




బాపట్లలోని రాజీవ్ గాంధీకాలనీలో అక్రమ లేఅవుట్

# 95 అక్రమ లే అవుట్లకు 42 దరఖాస్తులు

- క్రమబద్ధీకరణకు ఈ నెల 24 వరకే అవకాశం

బాపట్ల, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరించుకునేందుకు ప్రభుత్వం కల్పించిన అవకాశం ఈ నెల 24తో గడువు ముగియనున్నది. బాపట్లలో 95 అక్రమ లేఅవుట్లు ఉన్నట్లు అధికారులు గుర్తించగా ఇప్పటి వరకు 42 లేఅవుట్ల నిర్వాహకులు మాత్రమే దరఖాస్తు చేసుకున్నారు. ఇంకా 53 లేఅవుట్ల నిర్వాహకులు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. గడువులోగా అందరూ ఆన్‌లైన్‌లో తగిన రుసుము చెల్లించి క్రమబద్ధీకరణకు చేసుకోవాలని అధికారులు తెలియజేస్తున్నారు. గతంలో క్రమబద్ధీకరణకు 14 శాతం ఫీజులు ఉండగా ప్రస్తుతం 7 శాతానికి తగ్గించారు. బాపట్లలోని సుమారు 250 ఎకరాల్లో 95 అక్రమ లేఅవుట్లలో వెంచర్లు వేశారు. అయితే ప్లాట్లు కొనుగోలు చేసిన వారు గృహాలు నిర్మించుకునేందుకు అనుమతు లు రాకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. దీంతో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు క్రమబద్ధీకరించుకునేందుకు ప్రస్తుతం ముందుకు వస్తున్నారు. 7శాతం రుసుం చెల్లించి దరఖాస్తు చేసుకుంటే ప్లాన్ ఇస్తామని కమిషనర్ జి.రఘునాథరెడ్డి తెలిపారు. క్రమబద్ధీకరణతో బ్యాంక్ రుణాలు కూడా పొందే అవకాశం ఉంటుందన్నారు.

# అర్హులకే.. అవకాశం

పేదరికాన్ని రూపుమాపి తద్వారా రాష్ట్రాన్ని సంపన్నవంతం.. ఆరోగ్యవంతం.. ఆనందంగా మార్చేలా రాష్ట్ర ప్రభుత్వం పీ-4 ప్రవేశపెట్టి ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోంది. అయితే ఇందులో అర్హులకే అవకాశం దక్కేలా మార్గదర్శకాలను రూపొందించింది. ఈ ప్రకారం మూడు నెలలుగా ప్రత్యేకంగా సర్వే చేపట్టింది. పథకం ప్రారంభించినప్పుడు బంగారు కుటుంబాల ఎంపికలో సరైన మార్గదర్శకాలు పాటిం చలేదని ప్రభుత్వం దృష్టికి వచ్చింది. దీంతో ఎంపికకు ఐదు అంశాలతో కూడిన మార్గదర్శకాలను ప్రభుత్వం జారీ చేసింది. సచివాలయ సిబ్బంది వాటి ఆధారంగానే ఇంటింటి సర్వేను మరోమారు చేపట్టి అర్హుల జాబితా ను యాప్‌లో అప్‌లోడ్‌తో పాటు, తొలి జాబితాలో చేర్చిన కొన్ని కుటుంబాలను అనర్హులుగా తేల్చారు. ఎట్టకేలకు పీ-4 పథకానికి అర్హులైన బంగారు కుటుంబాల జాబితా సిద్ధమైంది.

- బంగారు కుటుంబాల జాబితా సిద్ధం
- ఐదు అంశాల ప్రామాణికంగా పీ-4 సర్వే
- ముమ్మరంగా మార్గదర్శకుల అనుసంధానం



(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

పేదరికంతో ఇబ్బంది పడుతున్న కుటుంబాలను ఆదుకునేలా.. వారిని సమాజం దత్తత తీసుకుని ఆదుకునేలా పీ-4ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ పథకం ఫలాలు అర్హులైన వారికే అందాలని, దాని కోసం ఐదు అంశాలు ప్రామాణికంగా ఇంటింటి సర్వేను చేపట్టింది. క్షేత్రస్థాయిలో ఆ కుటుంబాలను మార్గదర్శకాలకు అనుసంధానం చేసే ప్రక్రియను సచివాలయ సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే 70 శాతం కుటుంబాల మ్యాపింగ్ పూర్తయిందని, వారి వారి స్థితిగతులను దృష్టిలో పెట్టుకుని మార్గదర్శకులను అటాచ్ చేస్తున్నామని, ఆ ప్రక్రియ మరో వారం రోజుల్లో ఓ కొలిక్కి వస్తుందని అధికారులు చెబుతున్నారు. సచివాలయాల వారీగా బంగారు కుటుంబాల జాబితాను గతంలో గ్రామా లు, మండలాలు, మున్సిపాలిటీలు వారీగా సిద్ధం చేశారు. అయితే ఎంపికలో సరైన మార్గదర్శకాలు పాటించకపోవడంతో జిల్లాలో అనర్హులు పెద్ద సంఖ్యలో చేరారని తేలింది. ఈ పరిస్థితుల్లో అర్హులను ఎంపిక చేసేలా ప్రభుత్వం ఐదు అంశాలను నిర్దేశించింది. ఈ ప్రకారం బంగారు కుటుంబాల వివరాలు యాప్‌లో నిక్షిప్తం చేయాలని, ఇదంతా కూడా పారదర్శకంగా (మిగతా 6వ పేజీలో)

### తగ్గిన బంగారు కుటుంబాలు

బాపట్ల జిల్లాలో సర్వే అనంతరం తుది జాబితాలో 51,304 బంగారు కుటుంబాలకు చోటుదక్కింది. పథకం ప్రకటించిన తొలినాళ్లలో జిల్లా వ్యాప్తంగా 70,983 కుటుంబాలకు పీ-4లో చోటు కల్పించారు. ఇటీవల నిర్వహించిన సర్వేలో 15,179 కుటుంబాలను అనర్హులుగా తేల్చారు. జిల్లాలో 5,158 మందిని మార్గదర్శకులుగా గుర్తించారు. గుంటూరు జిల్లాలో గతంలో 78 వేలు బంగారు కుటుంబాలు ఉండగా ప్రస్తుతం ఆ సంఖ్య 48 వేలకు పరిమితమైంది. పల్నాడు జిల్లాలో 76800 బంగారు కుటుంబాలను ఎంపిక చేశారు. మూడు జిల్లాల్లో గతానికి ఇప్పటికీ బంగారు కుటుంబాల సంఖ్యలో తగ్గుదల కనిపిస్తోంది.

# రహదారులకు మోక్షం

- ఎమ్మెల్యే ఏలూరి చొరవతో రూ.13.80 కోట్లు మంజూరు



పర్చూరు, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం రాకతో రహదారులకు మోక్షం కలుగుతోంది. గత వైసీపీ హయాంలో రోడ్లు అధ్వానంగా తయారవగా కనీస మరమ్మతులకు కూడా నోచుకోక ప్రజలు, వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, అర్‌అండ్‌బీ మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డిలను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పలు వ ా ర ్ల కలిసి నియోజకవర్గంలోని రోడ్ల పరిస్థితిని విన్నవించారు. దీంతో రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం రూ.13.80 కోట్లు మంజూరు చేసింది.

### నిధులు ఇలా..

- బాపట్ల - పర్చూరు రోడ్డు అభివృద్ధికి రూ.5 కోట్లు
- గన్నవరం - మార్టూరు రోడ్డుకు రూ.2.80 కోట్లు,
- పూనూరు - గన్నవరం రోడ్డుకు రూ.3 కోట్లు
- మార్టూరు - ద్రోణాదుల రోడ్డుకు రూ.3 కోట్లు



అద్దంకి కట్టకిందపాలెం నుంచి ఇందిరానగర్ వరకు నిర్మించనున్న డ్రెయిన్

# అద్దంకిలో సీసీ డ్రెయిన్లు, రోడ్ల అభివృద్ధికి ప్రణాళికలు

అద్దంకి, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): అద్దంకి పట్టణంలో దళితులు నివాస కాలనీలలో అభివృద్ధి పనులకు రూ.3 కోట్లతో ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో ఆయా ప్రాంతాలలో సీసీ రోడ్లు, డ్రెయిన్ల అభివృద్ధితో పాటు శ్మశానాలకు ప్రహరీల నిర్మాణానికి మున్సిపల్ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. కట్టకిందపాలెం నుంచి ఇందిరానగర్‌లో పాత దర్శి రోడ్డు వరకు డ్రెయిన్ లేక మురుగు నీటి ప్రవాహానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇప్పటికే కొంతమేర సీసీ డ్రెయిన్ నిర్మాణ పనులు చేస్తున్నారు. అయితే మిగిలిన ప్రాంతంలో కూడా ప్రస్తుతం మంజూరైన ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో పూర్తి స్థాయిలో డ్రెయిన్ నిర్మాణం చేయనున్నారు. చెరువుకొమ్ముపాలెం రోడ్డు, గుండ్లకమ్మ ఊటబావులకు వెళ్లే రోడ్డుల్లోని శ్మశానాలకు చుట్టూ ప్రహరీలను నిర్మాణం చేయనున్నారు. అదేవిధంగా దళిత కాలనీలలో అసంపూర్తిగా ఉన్న, శిథిలావస్థకు చేరిన సీసీ డ్రెయిన్లతో పాటు సీసీ రోడ్ల నిర్మాణ పనులు కూడా చేపట్టనున్నారు.



చెరువుకొమ్ముపాలెం రోడ్డులో ఎస్సీ శ్మశాన వాటిక

# ఏఎన్‌యూ వీసీగా.. ఆచార్య సత్యనారాయణరాజు

హిందూ బెనారస్ విశ్వవిద్యాలయంలో ఆచార్యులుగా సేవలు



ఏఎన్‌యూ, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వీసీగా ఆచార్య ఎస్.వెంకట సత్యనారాయణరాజు నియమితులయ్యారు. ఈ మేరకు ఏపీ ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్ సత్యనారాయణరాజు నియామకానికి సంబంధించిన జీవో 91ను బుధవారం జారీ చేశారు. 14 నెలల తర్వాత ప్రభుత్వం పూర్తి స్థాయి ఉపకులపతిని నియమించింది. రాష్ట్ర ప్రభుత్వం విశ్వవిద్యాలయాల వీసీలుగా ఐఐటీ, ఎన్ఐటీ, కేంద్రీయ విశ్వవిద్యాలయాల ఆచార్యులకు ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో తాత్కాలిక ఉపకులపతి ఆచార్య గంగాధరరావును కాదని ఆచార్య సత్యనారాయణరాజును నియమించింది. సత్యనారాయణరాజు ప్రస్తుతం వారణాసిలోని బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో ఎంటమాలజీ ఆచార్యులుగా (ఇనిస్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్) సేవలందిస్తున్నారు. ఏఎన్‌యూ ఉపకులపతిగా ఆయన బుధవారం నుంచి మూడేళ్ల పాటు కొనసాగనున్నారు. ఈ సందర్భంగా నూతన ఉపకులపతి ఆచార్య సత్యనారాయణరాజును పలువురు అభినందించారు.

### పరిశోధనలు.. అవార్డులు..

బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో ఆచార్య సత్యనారాయణ రాజు విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు మెరుగైన పరిశోధనలు చేస్తూ పలు అవార్డులను అందుకున్నారు. ఆయన 2017లో ఎన్విరాన్మెంటల్ కన్జర్వేషన్ అవార్డును, మహిమ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డును, ఉత్తమ ఏఎన్‌ఓ అవార్డును, 2018లో డాక్టర్ ఆనంద్ ప్రకాష్ అవార్డును, ఎమినెంట్ సైంటిస్ట్ అవార్డును, 2019లో అగ్రికల్చరిస్ట్ అచీవ్మెంట్ అవార్డును అందుకున్నారు. అలాగే ఆయన న్యూఢిల్లీలోని ఫెలో ఆఫ్ ఎంటమాలజికల్ సొసైటీ ఆఫ్ ఇండియాగా పనిచేశారు. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో సభ్యులుగా కూడా పనిచేశారు. జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో పరిశోధనా పత్రాలు ప్రచురించడంతోపాటు పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సులకు హాజరై పరిశోధన పత్రాలు సమర్పించారు.

# జీఎస్టీపై అవగాహన పెంచుకోవాలి

### సూపర్ సేవింగ్స్ సదస్సులో కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

పిట్టలవానిపాలెం, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. మండలంలోని చందోలులోని ప్రభుత్వ బాలికల కళాశాలలో బుధవారం జరిగిన సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు. వస్తువుల ధరల తగ్గింపుపై తల్లిదండ్రులకు విద్యార్థులు వివరించాలన్నారు. అంకితభావంతో విద్యను అభ్యసించాలని విద్యార్థులకు సూచించారు. సూపర్ జీఎస్టీపై వ్యాసరచన, డ్రాయింగ్, పోస్టల్ మేకింగ్ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు కలెక్టర్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ మురళీకృష్ణ, తహసీల్దార్ డి.వెంకటేశ్వరరావు, ఆర్ఐ కె.శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో దాసరి వెంకటశివకుమార్, పంచాయతీ కార్యదర్శి బండ్లమూడి సుజాత, వీఆర్వో అరుణ ప్రసన్న, గుంటూరు బాపట్ల జిల్లాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



సూపర్ జీఎస్టీపై విద్యార్థులు అవగాహన కల్పిస్తున్న కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

### సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

బాపట్ల: వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. ప్రభుత్వం సూచించిన జాగ్రత్తలు పాటించడం వల్ల వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చని చెప్పారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని చెప్పారు.

### అందుబాటులో 280 మెట్రిక్ టన్నుల యూరియా

జిల్లాలో 280 మెట్రిక్ టన్నులయూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు. ఆర్ఎస్‌కేలు, 26 సొసైటీల ద్వారా 345 మెట్రికట్ టన్నుల యూరియాను 3,789 మంది రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇంకా 280 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు.

# లీకులతో.. తాగునీరు కలుషితం

### తూతూమంత్రంగా మరమ్మతులు
### మున్సిపల్ అధికారులకు సవాల్‌గా లీకుల కట్టడి

బాపట్ల, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): బాపట్లలో తాగునీటి సరఫరాలో అవాంతరాలు నెలకొంటున్నాయి. అడుగడుగునా లీక్‌లతో నీరు వృథా అవుతున్నది. లీకులు ఏర్పడిన చోట తాగునీరు ఉబికి వస్తోంది. దీనివల్ల ఆ ప్రాంతంలో ఉన్న మట్టి, మలినాలు తాగునీటిలో కలిసి కలుషితమౌతున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గడిచిన పది రోజుల్లో మున్సిపల్ కార్యాలయం పక్కనే ఉప్పరపాలెం వెళ్లే సీసీరోడ్డు కింద పైపులైన్ లీకుతో రోడ్డు పగలగొట్టి గుంత తవ్వి మరమ్మతులు చేశారు. ఆతర్వాత జీబీసీ రోడ్డులోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం ఎదురు పైపులైన్‌లు లీకులు ఏర్పడి రోడ్డు ధ్వంసమైంది. రోడ్డుపైకి నీరువస్తుండటంతో దానికి మరమ్మతులు చేశారు. ఈప్రాంతంలో ఇప్పటికే 10 సార్లు పైపులైన్ లీకులు ఏర్పడ్డాయి. అయినా శాశ్వత పరిష్కారం చూపడంలేదు. ట్రాఫిక్‌తో రద్దీగా ఉండే గడియారస్తంభం సెంటర్‌లో పైపులైన్ లీకు ఏర్పడి నీరు ఉబికి పైకి ప్రవహిస్తున్నది. దీంతో రోడ్డును పగలకొట్టి మరమ్మతులు చేసే పనిలో మున్సిపల్ సిబ్బంది నిమగ్నమయ్యారు. దాని పక్కనే నాలుగురోజుల క్రితం పైపులైన్‌కు మరమ్మతులు చేశారు. మళ్లీ ఆ పక్కనే పెద్దఎత్తున లీకులు వచ్చాయి. ఈ లీకులకు మరమ్మతులు చేయడం మున్సిపల్ అధికారులకు సవాల్‌గా మారింది. కారుమూరి హనుమంతరావు కాలనీలో సీసీరోడ్డు పక్కనే పైపులైన్ పగిలి నీరంతా పొంగి రోడ్డుపై కాల్వలా ప్రవహిస్తున్నది. లీకుల వల్ల తాగునీరు కలుషితమై వ్యాధులు వ్యాపిస్తాయని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికే అనేకప్రాంతాల్లో విషజ్వరాలు విజృంభించి ప్రజలు అల్లాడుతున్నారు.



పైపులైన్ లీక్‌లకు మరమ్మతులు చేసేందుకు తవ్వుతున్న గుంత



కారుమూరి హనుమంతరావు కాలనీలో పైపులైన్ లీకై రోడ్డుపైకి ప్రవహిస్తున్న తాగునీరు

# నల్లవాగు కనుమరుగు

- కొణిదెనలో 54 ఎకరాల ఆక్రమణ
- ఇష్టారాజ్యంగా భూముల్లో గ్రానైట్ వ్యర్థాలు

బల్లికురవ, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): పలు మండలాలల్లోని సాగు భూములకు నీరు అందించే నల్లవాగులో ఆక్రమణలు పెరిగిపోతున్నాయి. గతంలో ఎంతో వెడల్పుగా ఉన్న వాగు ప్రస్తుతం అనవాళ్లు కోల్పోయింది. బల్లికురవ మండలం కొణిదెనలోని నల్ల వాగుకు సంబంధించి సర్వే నెంబరు 789/ ఏ, 789/ బీ, 761లో 54 ఎకరాల ప్రభుత్వ భూమిని కొణిదెనకు చెందిన కొందరు ఆక్రమించేశారు. ఆ భూముల్లో కొందరు పలు రకాల పంటలు సాగు చేస్తున్నారు. మరికొందరు అమ్మకాలు చేసినట్లు సమాచారం. గ్రానైట్ ఫ్యాక్టరీలు నిర్వహించే కొందరు వ్యాపారులు కొంత కొనుగోలు చేసి, మరికొంత ఆక్రమించుకుని పెద్దఎత్తున వ్యర్థాలను పడేస్తున్నారు. ఫ్యాక్టరీలలో వచ్చే వ్యర్థాల్ని వాగు భూమిలో పడేస్తున్నారు. దీంతో నల్లవాగు రోజురోజుకు కుచించుకుపోతుంది. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ భూముల అమ్మకాల విషయం తెలిసినా మామూళ్ల మత్తులో పట్టించుకోవడంలేదనే ఆరోపణలు వస్తున్నాయి. బల్లికురవ నుంచి కొణిదెనకు వెళ్లే మెయిన్ రోడ్డు పక్కనే ఉన్న వాగు భూమిలో వ్యర్థాలతో సమీప పొలాల్లో పంటలు కూడా సరిగా పండటంలేదని రైతులు వాపోతున్నారు. ఎత్తిపోతల పథకం, దిగువన చెక్‌డ్యాంల నుంచి పంటలకు నీరు సక్రమంగా రావాలంటే నల్లవాగు ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలని రైతులు కోరుతున్నారు.



నల్లవాగు భూమిని అక్రమించుకుని గ్రానైట్ వ్యర్థాలు



సఖీ వన్‌స్టాప్ సెంటర్‌లో కౌన్సెలింగ్

# చిన్నారి పెళ్లికూతుళ్లు

- పల్లెల్లో పెరిగిపోతోన్న బాల్య వివాహాలు
- అవగాహన లేమితో కొన్ని, మూర్ఖత్వంతో మరికొన్ని..

చీరాల, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చినా.. విద్యావకాశాలు మెరుగైనా.. ఇప్పటికీ పల్లెల్లో చిన్నారి పెళ్లిళ్లు పెరిగిపోతున్నాయి. ఆట పాటలతో గడపాల్సిన ప్రాయం మూడు ముళ్ల బంధీఖానాలోకి చేరిపోతోంది. పాఠశాలలకు వెళ్లి చదువుకోవాల్సిన బాలికలు పెళ్లి అనే బంధంతో జీవచ్ఛవాల్లా మారుతున్నారు. నేటి ఆధునిక యుగంలో కూడా జిల్లాలోని అనేక పల్లెల్లో పాతకాల పద్ధతులను ఆచరిస్తూ బాల్య వివాహాలు చేస్తున్నారు. పెద్దలు అవగాహన లోపంతో కొన్ని, మూర్ఖత్వంతో మరి కొన్ని జరుగుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలో అభం శుభం తెలియని 12 లేక 13 ఏళ్ల బాలికలు పెళ్లిళ్లు చేసుకుని గర్భందాల్చుతున్నారు. ఐసీడీఎస్, సఖీ వన్‌స్టాప్ సెంటర్ల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా బాల్య వివాహాలు ఆగడం లేదు. పిల్లల ఆనందంతో పనిలేకుండానే పెద్దలు వారి ఆర్థిక, ఇతర కుటుంబ సమస్యల కారణంగా పెళ్లిళ్లు చేసి చేతులు దులుపుకుంటున్నారు. దీంతో పాతికేళ్లకే ఇద్దరు, ముగ్గురు పిల్లలకు జన్మనిచ్చి(దాదాపుగా కాన్పులన్నీ ఆపరేషన్‌లే) యుక్త వయసులోనే ఆరోగ్యంపై పట్టు తప్పుతున్నారు.

### సఖీ.. కౌన్సెలింగ్..

బాల్య వివాహాల సమాచారంతో అవకాశం ఉన్న మేరకు ఐసీడీఎస్, సఖీ వన్‌స్టాప్ సెంటర్ల నిర్వాహకులు వాటిని అడ్డుకుంటున్నారు. ఇటీవల చీరాల మండలంలో ఓ బాల్య వివాహాన్ని నిలిపి రెండు రోజుల పాటు సఖీ వన్‌స్టాప్ సెంటర్‌లోనే ఉంచి కౌన్సెలింగ్ చేశారు. అయినా ఏదో ఒక మూల వారంలో ఒక పెళ్లి కచ్చితంగా జరుగుతూనే ఉంది.


### కౌన్సెలింగ్‌తో సమస్యకు పరిష్కారం



బాల్య వివాహాల నియంత్రణకు సఖీ వన్‌స్టాప్ సెంటర్ ద్వారా ప్రయత్నిస్తున్నాం. సమస్యల పరిష్కారం కొరకు ఉమెన్ హెల్ప్‌లైన్ 181, 112, లేదా 08643 224922 ద్వారా సంప్రదించవచ్చు.

- కుమ్మరి ఉషారాణి, సఖీ వన్‌స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ బాపట్ల

# బాపట్ల రోడ్లకి రూ.14.45 కోట్లు



ఎమ్మెల్యే వేగేశన

బాపట్ల, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని రోడ్ల నిర్మాణానికి రూ.14 కోట్ల 45 లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. కర్లపాలెం మండల కేంద్రం నుంచి పెదపులుగువారిపాలెం గ్రామం వరకు రోడ్డు నిర్మాణానికి రూ.4 కోట్ల 75 లక్షలు, మాచవరం నుంచి అల్లూరు వరకు రూ.6 కోట్లు, చందోలు బ్రిడ్జి దగ్గర నుంచి అల్లూరు బ్రిడ్జి వరకు రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్లు, చందోలు నుంచి ఇంటూరు వరకు రోడ్డు నిర్మాణానికి కోటి రూపాయలు చొప్పున నిధులు మంజూరైనట్లు తెలిపారు. మంజూరైన పనులకు త్వరలోనే టెండర్లు ప్రక్రియ పూర్తి చేసి ప్రారంభించనున్నట్లు తెలిపారు.

## పిన్నెల్లి సోదరుల విచారణ వాయిదా

మాచర్ల, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, సోదరుడు వెంకట్రామిరెడ్డి బుధవారం మాచర్ల రూరల్ పోలీస్‌స్టేషన్లో పోలీసుల విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. ఈ నెల 10వ తేదీకి విచారణ వాయిదా పడింది. వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన టీడీపీ నేతలు జవిశెట్టి సోదరుల జంట హత్యల కేసులో పిన్నెల్లి సోదరులు ఏ6, ఏ7 నిందితులుగా ఉన్నారు. ముందస్తు బెయిల్ పిటీషన్ సుప్రీం కోర్టులో విచారణ కొనసాగుతుండడంతో పిన్నెల్లి సోదరులు అందుబాటులో లేరు. దీంతో విచారణను పోలీసులు వాయిదా వేశారు.

## అనుమానాస్పద మృతి కేసులో వివరాలు లభ్యం

యడ్లపాడు, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బోయపాలెం - సంగంగోపాలపురం మార్గంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి కేసులో.. వివరాలను పోలీసులు సేకరించారు. మృతుడు గుంటూరులోని సంగడిగుంటకు చెందిన షేక్ రహీం(47)గా గుర్తించారు. చెంఘీజ్‌ఖానపేట గ్రామానికి చెందిన స్నేహితుడు రాళ్ళబండి శివనాగేంద్రబాబుతో కలిసి అతను సోమవారం రాత్రి ఆటోలో గుంటూరు నుంచి చెంఘీజ్‌ఖాన్ పేటకు బయలుదేరాడు. శివనాగేంద్రబాబు అతివేగం కారణంగా.. ఆటో అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఆటోలో వెనుక కూర్చున్న రహీం రోడ్డుపై పడడంతో తల ఛిద్రమై అక్కడికక్కడే మృతిచెందాడు. ప్రమాదం జరిగిన వెంటనే శివనాగేంద్రబాబు రహీం మృతదేహాన్ని అక్కడే వదిలివేసి ఆటోను తీసుకుని గ్రామంలోకి పారిపోయాడు. ఘటనా స్థలంలో లభించిన ఆధారాలతో ప్రమాదానికి కారణమైన ఆటో డ్రైవర్ శివనాగేంద్రబాబును పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. అంతకముందు మృతుని తండ్రి షేక్ సైదా రాత్రి చిలకలూరిపేటలోని మార్చురీకి వచ్చి కుమారుడి మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు ఎస్‌ఐ శివరామకృష్ణ తెలిపారు.

## రెండు చోరీ కేసుల్లో నిందితుల అరెస్టు

● రూ.10లక్షల విలువైన బంగారం, నగదు స్వాధీనం

నరసరావుపేట లీగల్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): మొదటి పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఏడాది జూన్, సెప్టెంబరులో జరిగిన వివిధ చోరీ కేసుల్లో నిందితులను అరెస్టు చేసినట్లు సీఐ ఎంవీ చరణ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి, వివరాలు వెల్లడించారు. జూన్‌లో పట్టణానికి చెందిన దాసరి ప్రణీత గృహంలో బంగారు ఆభరణాలు చోరీ చేసిన పనిమనిషి అమరారపు భూలక్ష్మిని, సెప్టెంబరు 4న డాక్టర్ కడియాల వెంకటేశ్వరావు వైద్యశాల వద్ద కుడిమల ఏడుకొండలు గృహంలో చోరీ చేసిన పాత నేరస్తుడు షేక్ బాజీని అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. నిందితుడు బాజీపై పదికి పైగా పిక్ పాకెట్ కేసులు ఉన్నట్లు తెలిపారు. నిందితుల నుంచి రూ.10 లక్షల విలువైన నగదు, బంగారపు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. కేసు ఛేదనలో ప్రతిభ కనబరిచిన ఎస్‌ఐ వంశీకృష్ణ, నేర విభాగ కానిస్టేబుళ్లు వీరాంజనేయులు, మురళీకృష్ణను సీఐ అభినందించారు.

## అదనపు రవాణా చార్జీలపై లేఖాస్త్రం

● సమస్యను పరిష్కరించాలని ఎస్పీ, రవాణా శాఖ కమిషనర్‌కు మార్కెటింగ్ డైరెక్టర్ ఆదేశాలు



విజయ సునీత, మార్కెటింగ్ కమిషనర్ అండ్ డైరెక్టర్

గుంటూరు, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): మిర్చి రవాణా విషయంలో లారీ యూనియన్ల నాయకులు అధిక చార్జీలు డిమాండ్ చేస్తున్నారని, ఈ విషయాన్ని మిర్చి ఎగుమతిదారులు తమ దృష్టికి తీసుకొచ్చారని మార్కెటింగ్ శాఖ రాష్ట్ర కమిషనర్ అండ్ డైరెక్టర్ ఎం.విజయ సునీత పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె బుధవారం రవాణా శాఖ రాష్ట్ర కమిష నర్, జిల్లా ఎస్పీకి వేర్వేరుగా లేఖలు రాశారు. ఈ విషయంలో లారీ యూనియన్లతో మాట్లాడి సమస్యని పరిష్కరించాల్సిందిగా కోరారు. మార్కెటింగ్ డైరెక్టర్ లేఖల దృష్ట్యా పోలీసు, రవాణా శాఖల ఉన్నతా ధికారులు ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు రంగంలోకి దిగే అవకా శాలున్నట్లు అధికారవర్గాలు తెలిపాయి.

### యూనియన్ల వద్దే అసలు సమస్య..

ఈ సంవత్సరం ఫిబ్రవరి 22న సీఎం చంద్రబాబునాయుడు వద్ద జరిగిన సమావేశంలో మిర్చి ట్రేడర్లు ప్రధానంగా రవాణా చార్జీలు ఇతర మార్కెట్లతో పోల్చితే ఇక్కడ పెచ్చుగా ఉన్నాయని విన్నవించారని మార్కెటింగ్ కమిషనర్ తన లేఖలో పేర్కొన్నారు. దీని వల్ల అటు ఎగుమతిదారులకు, ఇటు రైతులకు నష్టం కలుగుతుం దన్నారు. ఇతర ఏఎంసీలతో పోల్చితే దాదాపుగా ఇక్కడి నుంచి ఈశాన్య రాష్ట్రాలకు లారీ కిరాయి విషయంలో రూ.35 వేల వ్యత్యాసం ఉందన్నారు. దీనికి ప్రధాన కారణం లారీ యూనియన్‌లేనని ఆరోపిం చారు. యజమానులు లారీలు కిరాయికి పెట్టడానికి సిద్ధంగా ఉన్నప్ప టికీ.. యూనియన్ నాయకులు అడ్డుకొంటున్నారన్నారు. ఇలాంటి సిండికేట్ వ్యవహారాలను నియంత్రించాలని ఇప్పటికే సీఎం ఆదేశాలు జారీ చేశారని గుర్తుచేశారు. వాటిని ఏడెనిమిది నెలల పాటు పాటించి మళ్లీ సమస్య పునరావృతం చేస్తున్నారని పేర్కొన్నారు. దీనిపై తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ విజయ సునీత విజ్ఞప్తి చేశారు.

ఈ సమస్య వారంలో పరిష్కారం కావాలి. లేకుంటే సీజన్‌లో సమస్య తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉంది. అసలే గత సీజన్‌లో ధర లేక మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోయారు. కోల్డ్ స్టోరేజ్‌లలో నిల్వ చేసుకొన్న రైతులు ఇప్పుడు కాస్త మెరుగైన ధర క్వింటాకు రూ.15 వేలు పొందుతున్నారు. ఎగుమతులు నిలిచిపోతే ధర పతనం అవుతుంది. అంతేకాకుండా రాబోయే మిర్చి సీజన్ పైనా దాని ప్రభావం పడుతుంది.

## ఆరు క్రస్ట్‌గేట్ల ద్వారా నీటి విడుదల




6 క్రస్ట్‌గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు

విజయపురిసౌత్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): ఎగువన ఉన్న శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్ ప్రాజెక్ట్‌కు వరద నీరు వస్తుండడంతో ప్రాజెక్ట్ అధికారులు బుధవారం 6 క్రస్ట్‌గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. కాగా, సాగర్ జలాశయం నీటిమట్టం 589.70 అడుగులు ఉంది. ఇది 311.14 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 10,040, ఎడమ కాలువ ద్వారా 8,022, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 33,942, 6 క్రస్ట్‌గేట్లను 5 అడుగులు మేర ఎత్తి 48,414, ఎస్‌ఎల్‌బీసీ ద్వారా 600, మొత్తం ఔట్‌ఫ్లో 1,01,018 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి సాగర్‌కు 1,01,018 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

### ప్రకాశం బ్యారేజి వద్ద వరద ఉధృతి

తాడేపల్లి టౌన్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేస్తుండడంతో ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణానది వర ద ఉధృతి కొనసాగుతోంది. పులిచింతల ప్రాజెక్టుతోపాటు.. మున్నేరు, వెలగలేరు, కీసర తదితర ప్రధాన వాగుల నుంచి 2,35,419 క్యూసెక్కుల వరద నీరు బుధవారం ఇన్‌ఫ్లోగా నమోదు అవుతున్నట్టు ఇరిగేషన్ జేఈ రాజేష్ తెలిపారు. బ్యారేజి రిజర్వాయర్‌లో 12 అడుగుల నీటిమట్టం కొనసాగుతుండగా దిగువకు 2,17,350 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. తూర్పు డెల్టా కాలువకు 10,380, పశ్చిమ డెల్టాకు 7,508, గుంటూరు చానల్‌కు 181 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.



ప్రకాశం బ్యారేజి దిగువకు విడుదల అవుతున్న కృష్ణానది వరద నీరు

## స్వార్థ రాజకీయం కోసమే జగన్ విశాఖ పర్యటన

● టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి

నరసరావుపేట టౌన్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): ప్రజలు తిరస్క రించినా జగన్‌మోహన్‌రెడ్డికి బుద్ధి రాలేదని, విశాఖపట్నంలో శాంతిభ ద్రతలకు విఘాతం కలిగించే ఉద్దేశంతోనే వైసీపీ అధినేత పర్యటన ప్లాన్ చేస్తున్నారని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ ఆరోపించారు. బుధవారం నరసరావుపేటలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కొమ్మాలపాటి మాట్లాడుతూ ప్రజా సమస్యల కంటే రాజకీయ హడావుడి సృష్టించడమే ఈ పర్యటన అసలు ఉద్దేశమని పేర్కొన్నారు. వైద్య కళాశాలలపై చేస్తున్న రాద్ధాంతాన్ని ఆయన ఖండించారు. జగన్‌మోహన్‌రెడ్డికి పబ్లిక్, ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ విధానం, ప్రైవేటీ కరణకు మధ్య తేడా తెలియక అబద్ధపు ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు. వైద్య విద్యలో నాణ్యత పెంచి, మరిన్ని సౌకర్యాలను ప్రజలకు అందించే ఉద్దేశంతో ప్రభుత్వం తీసుకొస్తున్న పీపీపీ విధానాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించడం బాధ్యతా రాహిత్యమన్నారు. రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లా డుతూ.. వచ్చే నెలలో విశాఖపట్నంలో అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సు జరగనుందన్నారు. ఈ నేపథ్యంలో ఇలాంటి అలజడి పర్యటనలను జగన్ చేపడుతున్నారని విమర్శించారు. ఉనికి కోల్పోతున్న వైసీపీ గ్రాఫ్‌ను పెంచుకోవడం, క్యాడర్‌ను కాపాడుకోవడానికి యాత్ర ల పేరుతో.. డ్రామాలు చేస్తున్నారన్నారు. తెలుగు యువత అధ్యక్షుడు కుమ్మెత కోటిరెడ్డి, అధికార ప్రతినిధి షేక్ మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కొమ్మాలపాటి, చిత్రంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల

## అలజడి సృష్టించడానికే జగన్ కుట్రలు

● చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



వినుకొండ, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): విశాఖపట్నంలో శాంతిభద్రత లకు విఘాతం కలిగించే ఒకే ఒక్క ఉద్దేశంతోనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను ప్లాన్ చేశారని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. ప్రజా సమస్యల కంటే రాజకీయ హడావుడి సృష్టించడమే ఈ పర్యటన అస లు ఉద్దేశమన్నారు. బుధవారం ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో వైద్య కళాశాలలపై జగన్, వైసీపీ విమర్శలను ఆయన ఖండించారు. జగన్ రెడ్డి పీపీపీ (పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) విధానం, ప్రైవేటీకరణ మధ్య తేడా తెలియక అబద్ధపు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. పీపీపీ విధానంలో కళాశాలల్లోని సీట్లు, ఫీజులు పూర్తిగా ప్రభుత్వ నియంత్రణలోనే ఉంటాయని, ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా ఏ అంశమూ ఉండదని తెలిపారు. జగన్‌రెడ్డికి ఈ నిజాలు తెలిసినా.. కావాలనే వైద్య కళాశాలలపై అబద్ధపు ప్రచారం చేస్తున్నారన్నారు.

## రైలు నుంచి జారిపడి యువకుడి మృతి

తెనాలి క్రైం, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): తెనాలి - విజయవాడ ప్రధాన రైలు మార్గంలో పెదవడ్లపూడి రైల్వేస్టేషన్ సమీపంలో బుధవారం ఉదయం గుర్తుతెలియని 35 సంవత్సరాల యువకుడు రైలు నుంచి జారి మృతి చెందాడని జీఆర్పీ ఎస్‌ఐ జి.వెంకటాద్రి తెలిపారు. మృతుని వద్ద ఎలాంటి వ్యక్తిగత ఆధారాలు లభించలేదని, మృతుని చేతిపై వినోద్ అన్న పేరుతో పచ్చబొట్టు, ఒంగోలు రైల్వే స్టేషన్‌లో రాత్రి 12 గంటలకు తీసుకున్న ప్లాట్‌ఫాం టిక్కెట్ లభించాయన్నారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

## మద్యం మత్తులో కారు డ్రైవర్ బీభత్సం

మంగళగిరి సిటీ, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఎర్రబాలెం బసవతారక నగర్ వద్ద మద్యం మత్తులో ఓ కారు డ్రైవర్ బీభత్సం సృష్టించాడు. ర్యాష్ డ్రైవింగ్‌తో ఎదురుగా వచ్చిన కారును ఢీకొట్టాడు. కారులోని కుటుంబం అత్యవసర పనిమీద కావలి వెళ్లాల్సి ఉండడంతో పోలీసులకు ఫిర్యాదు చేయకుండానే వెళ్లిపోయారు. మద్యం మత్తులో తూగుతున్న డ్రైవర్ కొద్ది దూరం వెళ్లిన తర్వాత బసవతారక నగర్ కూడలి మలుపు వద్ద రోడ్డు పక్కనే ఉన్న టిఫిన్ బండితోపాటు సైకిల్‌ను ఢీకొట్టాడు. ఆ వెంటనే చెట్టును ఢీకొట్టడంతో డ్రైవర్ గాయపడ్డాడు. స్థానికులు డ్రైవర్‌ను ఆస్పత్రికి తరలించారు. కారులో డ్రైవర్ సహా మొత్తం నలుగురు ఉన్నారని, అందరూ మద్యం మత్తులో ఉన్నట్లు స్థానికులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మంగళగిరి, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): మంగళగిరి మండలం ఎర్రబాలెం గ్రామం వద్ద టాటా మ్యాజిక్ ఆటో ఢీకొని ఓ వ్యక్తి మృతిచెందాడు. ఆటో డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లు తెలిసింది. మృతి చెందిన వ్యక్తి ఎర్రబాలెం గ్రామానికి చెందిన పున్నా శంకర్‌గా గుర్తించారు. ఆటో డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేశారు.

## అర్హులకే.. అవకాశం

(5వ పేజీ తరువాయి)

జరగాలని ప్రభుత్వం ఆదేశించింది. దాదాపు మూడు నెలల పాటు జరిగిన ఇంటింటి సర్వే ఇటీవలే ఓ కొలిక్కి వచ్చింది. దీంతో బంగారు కుటుంబాల జాబితాపై స్పష్టత వచ్చింది. దీంతో పీ-4కు అనర్హులుగా తేలుస్తూ ఆయా కుటుంబాల వివరాలను యాప్‌లో నుంచి తొలగించే ప్రక్రియ చేపట్టారు. గతంలో ఒక్కో మార్గదర్శకుడికి కనీసం పది బంగారు కుటుంబాలను అప్పగించాలనేది ప్రభుత్వ ఉద్దేశం. అయితే ప్రస్తుతం వారి ఇష్టం ఆధారంగా ఒక బంగారు కుటుంబాన్ని కూడా పీ-4 పథకం కిందకు చేర్చనున్నారు.

### ప్రభుత్వ పథకాలపై అవగాహన...

తుది జాబితాలో చోటు దక్కించుకున్న బంగారు కుటుంబాలకు ప్రభుత్వం వైపు నుంచి అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అనే దానిపై తొలి దశ కసరత్తుపై యంత్రాంగం దృష్టి సారించింది. సాంకేతిక కారణాల వల్లనో లేక అవగాహన లేమితో వారు దరఖాస్తు చేసుకోకపోవడం వల్లనో పథకాలకు దూరంగా ఉంటే వారిని ఆయా పథకాల లబ్ధిదారుల జాబితాలో చేర్చనున్నారు. మలి దశలో భాగంగా మార్గదర్శకుల ద్వారా వారికి ఏ విధమైన తోడ్పాటు అందించాలో ఓ స్పష్టతకు రానున్నారు. తర్వాత మార్గదర్శకులను, బంగారు కుటుంబాలను ఒకే వేదిక మీదకు తెచ్చి అనుసంధానం చేసే కార్యక్రమాన్ని సచివాలయ ఉద్యోగులకు అధికారులు అప్పగించారు. ప్రస్తుతం పీ-4 జాబితా తుది రూపు తీసుకోవడం, మ్యాపింగ్ ప్రక్రియ కూడా పూర్తి కావడంతో తర్వాత ప్రక్రియలపై వడివడిగా అడుగులు పడుతున్నాయి.

## ముగ్గురు ఎంపీడీఓలకు స్థాన చలనం

● యుగ కీర్తికి కమిషనరేట్‌లో పోస్టింగ్

గుంటూరు సిటీ, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ముగ్గురు ఎంపీడీఓలకు పరిపాలన సౌలభ్యం కోసం జడ్పీ సీఈఓ వీర్ల జ్యోతిబసు బుధవారం స్థాన చలనం కల్పించారు. కాకుమాను ఎంపీడీఓ యుగ కీర్తిని పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణతేజ ఆదేశాల మేరకు రాష్ట్ర కార్యాలయానికి డెప్యూటేషన్‌పై పంపారు. పల్నాడు జిల్లా రెంటచింతల ఎంపీడీఓ స్వరూప రాణిని నాదెండ్లకు డెప్యూటేషన్ వేశారు. నాదెండ్ల ఎంపీడీఓ శ్రీనివాసరావును రెంటచింతలకు బదిలీ చేశారు.

## నేటి నుంచి కోటప్పకొండలో నిరుద్యోగులకు శిక్షణ

నకరికల్లు, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు గురువారం నుంచి ఉచిత శిక్షణ, హాస్టల్ వసతి కల్పించనున్నట్టు జాబ్స్ కో-ఆర్డినేటర్ యరగాటి శ్రీనివాసరెడ్డి బుధవారం తెలిపారు. ఏపీ నైపుణ్యాభివృద్ధి ఉపాధి కల్పన సంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. కాల్ సెంటర్ ఎగ్జిక్యూటీవులకు కంప్యూటర్ కోర్సు శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. మూడు నెలల శిక్షణలో 18 నుంచి 27 ఏళ్ల వయసు కలిగి, 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ విద్యార్హతలు గల యువత పాల్గొనవచ్చన్నారు. కోటప్పకొండలో రెడ్ల సత్రం ఎదురుగా ఉన్న స్కిల్ కళాశాలలో ఈ శిక్షణ ఇస్తారని తెలిపారు. మరిన్ని శిక్షణ వివరాలకు 99084 82907 నెంబరుకు సంప్రదించాలని పేర్కొన్నారు.

## బీ ఫార్మసీ, ఫార్మా డీ పరీక్షలు ప్రారంభం



పరీక్షా కేంద్రంలో తనిఖీ చేస్తున్న సమన్వయకర్త ఆచార్య సుబ్బారావు

ఏఎన్‌యూ అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలో బుధవారం బీ ఫార్మసీ రెండవ సెమిస్టర్ (రెగ్యులర్), ప్రథమ సెమిస్టర్ (సప్లిమెంటరీ)పరీక్షలతో పాటు ఫార్మా డీ పరీక్షలు ప్రారంభమయ్యాయి. బీ ఫార్మసీ పరీక్షలకు 18 కేంద్రాలు, ఫార్మా డీ పరీక్షలకు 10 కేంద్రాలు కేటాయిం చారు. వర్సిటీ పీజీ, వృత్తి విద్యా కోర్సుల పరీక్షల సమన్వయకర్త ఆచార్య ఎం.సుబ్బారావు నరసరావుపేటలోని ఇండో అమెరికన్ ఫార్మసీ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. కేంద్రంలో వసతుల కల్పనపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. పగడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## బుద్ధిలేని అబద్ధాల కోరు జగన్‌రెడ్డి: పిల్లి మాణిక్యరావు

గుంటూరు, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): బుద్ధి, జ్ఞానం లేని అబద్ధాల కోరు జగన్మోహన్‌రెడ్డి అని ఏపీ లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు బుధవారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్ధాలు, రెచ్చగొట్టడం, చంపడం, పరామర్శించడం వంటివి ఉంటేనే జగన్ రాజకీయాలు చేయగలడని ఆరోపించారు. మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం అమ్ముతున్నట్లు బుద్ధిలేని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. పీపీపీ మోడల్‌కు, ప్రైవేట్ వ్యక్తులకి అంట గట్టడానికి తేడా తెలిసినా జగన్ రెచ్చగొట్టే రాజకీయాలు చేయాలనుకుంటున్నాడని దుయ్యబట్టారు. సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి పర్యటనల పేరుతో మూకలను రెచ్చగొట్టి తలలను కార్ల టైర్లతో తొక్కించి చంపి రాజకీయం చేయాలనుకున్నా రని ఆరోపణలు చేశారు. ఇప్పుడు విశాఖలో మహిళల వన్డే ప్రపంచ కప్ జరుగు తుంటే దానిని భంగం కలిగించాలనే దురుద్దేశంతో కూటమి ప్రభుత్వంపై అంతర్జాతీయంగా బురద చల్లాలనే ప్రయత్నం చేస్తున్నాడని మండిపడ్డారు. జగన్ లాంటి అరాచక శక్తులు రోడ్లపై తిరిగితే ప్రజలకు ప్రమాదం, రాష్ట్రానికి వినాశనమేనని.. జగన్‌ను ప్రజలే అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.

### నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.30 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

### బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

| | |
|---|---|
| బ్రాయిలర్ బర్డ్ (కిలో) | 123, 132, 142 |
| చికెన్ విత్ స్కిన్(కిలో) | 230.00 |
| చికెన్ స్కిన్ లెస్(కిలో) | 240.00 |

## 50,096 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు బుధవారం 51,707 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 50,096 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 9,520 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

| వెరైటీ | కనిష్ఠధర | గరిష్ఠధర | వెరైటీ | కనిష్ఠధర | గరిష్ఠధర |
|---|---|---|---|---|---|
| నాన్ ఏసీ కామన్ వెరైటీ | | | ఆర్మూరు | 9800 | 12200 |
| 334 | 10000 | 14500 | ఏసీ కామన్ వెరైటీ | | |
| నెంబరు. 5 | 10000 | 14000 | 334 | 10500 | 14600 |
| 273 | --- | --- | నెంబరు. 5 | 10000 | 14000 |
| 341 | 10000 | 15000 | 273 | ---- | ---- |
| 4884 | ---- | ---- | 341 | 10000 | 15000 |
| సూపర్ 10 | --- | ---- | 4884 | 10000 | 14500 |
| నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ | | | ఏసీ స్పెషల్ వెరైటీ | | |
| తేజ | 10000 | 15000 | తేజ | 10000 | 15000 |
| షార్క్-1 | ----- | ---- | బ్యాడిగి | 10000 | 15500 |
| బ్యాడిగి | 10000 | 15400 | దేవనూరు డీలక్స్ | 10500 | 14200 |
| దేవనూరు డీలక్స్ | 10000 | 14000 | తాలుకాయలు | 5000 | 7200 |

# బాపట్ల వార్తలు





## ప్రధాన రహదారుల అభివృద్ధికి
## రూ 6.50 కోట్ల నిధులు మంజూరు

అమృతలూరు, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆర్‌అండ్‌రోడ్డు నిర్మాణానికి రూ 6.50 కోట్లు నిధులు మంజూరైనట్లు ఆర్ అండ్ బీ డీఈ అరుణ బుధవారం తెలిపారు. తెనాలి - చెరుకుపల్లి ప్రధాన రహదారిలోని మండలంలోని పెదపూడి-గోవాడ గ్రామాల మధ్య రోడ్డు అభివృద్ధికి రూ.2కోట్ల 50లక్షలు, చుండూరు, అమృతలూరు, వేమూరు మండలాల పరిధిలోని బ్రాహ్మణకోడూరు - భట్టిప్రోలు ప్రధానరహదారి పెరవలి గ్రామం వరకు రూ.4కోట్లతో రోడ్డు అభివృద్ధి చేయనున్నట్లు ఆమె చెప్పారు. ఈ రహదారుల అభివృద్ధికి నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే నక్కా ఆనందబాబుకు ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతులకు అవగాహన సదస్సు

కర్లపాలెం, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): కర్లపాలెం మనగ్రోమోర్ ఆధ్వర్యంలో బుధవారం యాజలి గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. దీనిలో భాగంగా ఒక ఈవెంట్ నిర్వహించి మొదటి బహుమతిగా ఒక టేబుల్ ఫ్యాన్, రెండో బహుమతిగా వాటర్ బాటిల్స్‌సెట్, మూడో బహుమతిగా క్రికెట్ బ్యాట్‌ను అందజేశారు. ఈ సదస్సులో పాల్గొన్న ప్రతిఒక్కరికి బహుమతులు అందజేశారు. ఈవెంట్‌లో ముఖ్యఅతిథిగా మనగ్రోమర్ సెంటర్ మేనేజర్ సతీష్‌స్వామి, ఈశ్వరాచారి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వరిపంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.

## ముగిసిన శ్రీఎన్నాడమ్మ తల్లి కొలుపులు

పిట్టలవానిపాలెం, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఖాజీపాలెం గ్రామపంచాయతీలోని ఎన్నవాడ గ్రామంలో ఉన్న శ్రీ ఎన్నాడమ్మతల్లి కొలుపులు బుధవారంతో ముగిశాయి. ఈ మహోత్సవాలలో గ్రామపెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళలకు రక్షణ కల్పించాలి

రేపల్లె, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): మహిళల హక్కులకోసం ఐద్వా దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహిస్తుందని బాపట్ల, గుంటూరు జిల్లా ఐద్వా నాయకురాళ్ళు కె.ఝాన్సీ, ఆర్.స్వాతి అన్నారు. బుధవారం రేపల్లెలో కొరటాల మీటింగ్‌హాలులో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలను వ్యాపారవస్తువులుగా మారుస్తున్నారన్నారు. మహిళలకు రక్షణ లేకుండాపోయింది. డ్వాక్రా, మైక్రో ఫైనాన్స్‌లాంటి మహిళల సమస్యలపై పోరాటాలను ఐక్యంగా చేపట్టాలన్నారు. మహిళా చట్టాలు సక్రమంగా అమలుచెయ్యటం లేదన్నారు. రేపల్లె పట్టణ ఐద్వా నూతన కమిటిని 10మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎస్‌కే షకీరా, కార్యదర్శిగా కె.నాంచారమ్మ, గౌరవాధ్యక్షులు ఎం.వనజాక్షి, ఉపాధ్యక్షులుగా ఎస్‌కే ఆషా, షబానా, సహాయ కార్యదర్శులుగా కె.సింధూ, డేవిడ్‌లను ఎన్నుకున్నారు.

## టీడీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నేడు నిరసన

బాపట్ల, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): టీడీపీ ఎస్సీ సెల్ విభాగం ఆధ్వర్యంలో బాపట్ల అంబేద్కర్ సర్కిల్‌లో గురువారం ఉదయం నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పార్టీశ్రేణులు తెలిపారు. ఈనెల 3వ తేదీన చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలంలో దేవలంపేట గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని తగలబెట్టిన చర్యకు నిరసనగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమానికి టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని టీడీపీ ఎస్సీ సెల్ విభాగ జిల్లా నాయకులు కోరారు.

## నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

కొల్లూరు, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): మెగా ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం మండల గ్రామం క్రాపలో నిర్వహిస్తున్నారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తలశిల సీతారాంబాబు జ్ఞాపకార్థం వైద్య శిబిరాన్ని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 వరకు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజయవాడ అను గ్రూప్ హాస్పటల్ వైద్య నిపుణులు శిబిరంలో అన్ని రకాల వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించనున్నట్లు తెలిపారు. పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## విద్యార్థిని దండించిన వైస్ ప్రిన్సిపాల్

చెరుకుపల్లి, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని గుళ్ళపల్లి ఎన్నారై కళాశాలలో క్లాస్ రూంలో బెంచ్‌పై కూర్చునే విషయంలో ఇద్దరు విద్యార్థులు ఘర్షణపడ్డారు. విషయం తెలుసుకున్న వైస్ ప్రిన్సిపాల్ విద్యార్థులను దండించే క్రమంలో పాల్‌గాంధీ అనే విద్యార్థి చేతికి గాయమైంది. దీంతో విద్యార్థిని రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన చికిత్సకోసం తెనాలి వైద్యశాలకు తరలించగా విద్యార్థి తండ్రి తెనాలి హాస్పిటల్‌లో ఫిర్యాదు చేశాడు.

## గత ప్రభుత్వంలో జరిగిన పనులపై
## విజిలెన్స్ అధికారుల పరిశీలన

బాపట్ల, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వ హయాంలో జరిగిన పనులకు నాయకుల ఫిర్యాదు మేరకు బుధవారం విజిలెన్స్ అధికారులు బాపట్ల మున్సిపల్ కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు. ఇటీవల పరిశీలనకు వచ్చిన అధికారులు 2019 నుంచి 2024 వరకు జరిగిన పనులకు సంబంధించిన వివరాలు అడిగి వెళ్ళారు. ప్రస్తుతం వచ్చిన అధికారులు కొన్ని ఫైళ్ళను పరిశీలించి వివరాలు సేకరించారు.

## ఆర్ఐగా జక్రయ్య

భట్టిప్రోలు(కొల్లూరు), అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా ఎం.జక్రయ్యను నియమించినట్లు తహల్దార్ ఎం.శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. చింతమోటు వీఆర్వోగా పని చేస్తున్న జక్రయ్యను ఇన్‌చార్జి ఆర్ఐగా అదనపు బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. బాధ్యతలు చేపట్టిన ఆర్ఐకు వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## మహిళపై వైసీపీ నేత హత్యాయత్నం



గాయపడిన శిరీషా

చెరుకుపల్లి, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): చెరుకుపల్లి మండలం ఆళ్ళవారిపాలెం గ్రామపంచాయతీ బాప్టిస్టుపాలెంలో వైసీపీ నాయకుడు ఒక మహిళపై దాడిచేసి చీరను మెడకు బిగించి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. బాధితురాలు సోదరి కథనం మేరకు.. ఈనెల 6వ తేదీన జరిగిన ఫంక్షన్‌లో కొక్కిలిగడ్డ శిరీషా, గాలిమోటు హైమా మధ్య వివాదం జరిగింది. ఇరు కుటుంబాలకు చెందిన మహిళలు ఒకటినొకరు దూషించుకున్నారు. అయితే హైమా భర్త రాజశేఖర్ రేపల్లె వైసీపీ నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. గాలిమోటు రాజశేఖర్ శిరీషా ఇంటిపైకి వెళ్ళి మీ అంతు చూస్తానంటూ బెదిరించాడు. చుట్టుపక్కలవారు సర్దిచెప్పడంతో గొడవ అప్పటికి సర్దుమణిగింది. రాజశేఖర్ 7వ తేదీ తెల్లవారుజామున 5గంటల సమయంలో శిరీషా భర్త నాగరాజు ఇంటిలో లేని సమయంలో నిద్రిస్తున్న శిరీషా వద్దకు వెళ్ళి ఆమె మెడకు చీరను బిగించి గట్టిగా లాగాడు. నిద్రిస్తున్న ఆమె పిల్లలు లేచి అరిచారు. దీంతో స్థానికులు రావడంతో రాజశేఖర్ పారిపోయాడు. అపస్మారక స్థితిలో ఉన్న శిరీషాను ఆటోలో వైద్యశాలకు తరలిస్తుండగా రాజశేఖర్ ఆటోని అడ్డగించి నడిరోడ్డుపై వీరంగం సృష్టించి చంపేస్తానని బెదిరించారు. రాజశేఖర్‌ని తప్పించుకుని రేపల్లె ప్రభుత్వవైద్యశాలకు తరలించారు. దీనిపై ఎస్ఐ అనిల్‌కుమార్‌ను సంప్రదించగా ఇరువురి నుంచి ఫిర్యాదులు అందాయని, దర్యాప్తు చేస్తున్నామన్నారు. వైసీపీ నాయకుడు రాజశేఖర్ నుంచి తమకు ప్రాణహాని ఉందని అతనిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చెయ్యాలని బాధితురాలి బంధువులు కోరారు.

## ఎన్‌ఎస్‌ఎల్ టెక్స్‌టైల్ పార్క్‌లో రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న వారికి పండ్లు అందజేస్తున్న పొన్నూరు రోటరీక్లబ్, రెడ్‌క్రాస్ సభ్యులు

బాపట్ల, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని చందోలు గ్రామ సమీపంలో గల ఎన్‌ఎస్‌ఎల్ టెక్స్‌టైల్ పార్క్‌లో బుధవారం రక్తదాన శిబిరం ఏర్పాటుచేశారు. పొన్నూరు రోటరీక్లబ్, రెడ్‌క్రాస్ నిర్వహించిన ఈ శిబిరాన్ని అధ్యక్షుడు జీఎంఎస్ గుప్తా, కార్యదర్శి వీరయ్యలు ప్రారంభించారు. మొత్తం 108మంది రక్తదానం చేయగా వారికి పండ్లు, బిస్కెట్‌లు, జ్యూస్ అందజేశారు. కార్యక్రమంలో అంజనేయులు, బండారుపల్లి శ్రీనివాసరావు, రవీంద్రనాథ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు చిత్తశుద్ధితో అమలు చేయాలి

● అధికారులకు కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశం



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

బాపట్ల, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పథకాలను అన్ని విభాగాలలో చిత్తశుద్ధితో అమలుచేసి బాపట్ల జిల్లాను రాష్ట్ర స్థాయిలో మూడోస్థానంలో ఉంచేలా అధికారులు పనిచేయాలని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం ప్రభుత్వ సంక్షేమపథకాల అమలు తీరుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాల పర్యవేక్షణకు ప్రతి మండలంలో ఒక నోడల్ అధికారిని ఏర్పాటు చేశామన్నారు. నోడల్ అధికారి వసతి గృహాలను దత్తత తీసుకొని పర్యవేక్షణ చేయాలన్నారు. వసతి గృహాల అభివృద్ధిలో పూర్వవిద్యార్థులను మమేకం చేసుకోవాలన్నారు. సంక్షేమ వసతి గృహాల లోపల, బయట పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

● సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు నిర్దేశించిన కార్యక్రమాలను అధికారులు చిత్తశుద్ధితో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. జీఎస్టీ తగ్గుదలపై ప్రచార కార్యక్రమాలు నిర్వహించి వాటి డాక్యుమెంట్‌లను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. ఈ విషయమై వివిధ కార్యక్రమాల ఏర్పాటుకు షెడ్యూల్ తయారు చేయాలన్నారు. ప్రతి అధికారి గ్రామాలకు వెళ్ళి అక్కడ నాణ్యమైన పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంపై మండలస్థాయి ప్రత్యేకాధికారి చొరవ తీసుకోవాలని చెప్పారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్‌లో భాగంగా రైతు సేవాకేంద్రాల వద్ద రైతులకు సంబంధించిన యంత్రాలపై ఎగ్జిబిషన్‌లు, వర్క్‌షాపులు, జీఎస్టీ తగ్గుదల రేట్లు వివరాలు, ద్విచక్రవాహనాలపై ర్యాలీలు, సమావేశాల ఏర్పాటు, వ్యాసరచన పోటీలు, వక్తృత్వ, పెయింటింగ్ పోటీలను నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు.

● అధికారుల వద్దకు వచ్చే ప్రజల సమస్యలపై సానుకూలంగా స్పందించి అర్జీదారులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామస్థాయి అధికారులు ప్రజలను కలిసినప్పుడు గుర్తింపుకార్డులు ధరించాలని తెలిపారు. ఆసుపత్రులలో డాక్టర్‌లు, నర్సులు, ఏఎన్ఎంలు, ఎఫ్ఆర్ఎస్‌లో హాజరు నమోదు చేయాలన్నారు. జిల్లా వైద్యాధికారులు జిల్లాలోని ప్రతి పీహెచ్‌సీని తనిఖీ చేసి నివేదిక తయారు చేయాలని తెలిపారు. వైద్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నారు.

● జిల్లాలో స్వామిత్వ సర్వేను వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 205 రెవెన్యూ గ్రామాలలో స్వామిత్వ కార్యక్రమం 100శాతం పూర్తి చేయాలన్నారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చే అర్జీల ఆడిటింగ్, ఈక్రాప్ నమోదు, సీసీఆర్‌సి కార్డుల జారీ విషయాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డీఆర్వో జి.గంగాధర్‌గౌడ్, ఏపీవో అన్నపూర్ణ, డీపీవో ప్రభాకరరావు, డీఆర్‌డీఏ పీడీ లవన్న, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కనక ప్రసాద్, సాంఘిక సంక్షేమశాఖాధికారి జె.రాజాదెబోరా, గిరిజన సంక్షేమశాఖాధికారి ప్రకాశరావు, ఆర్డీవోలు, తహసీల్దార్‌లు, మున్సిపల్ కమిషనర్‌లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీభావదేవునికి సామూహిక దీపోత్సవ హారతి



శ్రీభావన్నారాయణస్వామికి సామూహిక హారతులిస్తున్న సమరసత సేవా ఫౌండేషన్ సభ్యులు

బాపట్ల, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శ్రీమత్సుందరవల్లీ రాజ్యలక్ష్మీ సమేత క్షీరభావన్నారాయణ స్వామి దేవాలయంలో వాల్మీకి జయంతిని పురస్కరించుకొని సమరసత సేవాఫౌండేషన్ ఆధ్వర్యంలో సామూహిక దీపోత్సవ హారతినిచ్చారు. అదేవిధంగా నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులు రుషులవుతారని వాల్మీకి జీవితం మనకు చెబుతుందన్నారు. అత్యంత కిరాతకంగా జీవితాన్ని ప్రారంభించి రామనామ జపమంత్రం సాధన చేసి వాల్మీకి రుషిగా మారి రామాయణాన్ని అద్భుతంగా రచించారని పేర్కొన్నారు. యుగాలు గడిచిన రామాయణం మానవజాతికి మన కుటుంబాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో బి.బాబునాగేంద్ర, జిల్లా కన్వీనర్ ఎస్.శ్రీనివాస్, సహకన్వీనర్ రాయపూడి అంకమ్మ, జిల్లా మహిళా కన్వీనర్ బొలగాని విజయలక్ష్మీ, జిల్లా ధర్మప్రచారక్ జంజనం హేమ శంకరరావు, చిల్లా సత్యనారాయణ, మోదడుగు సూరిబాబు, కొత్రా పద్మ, శివన్నారాయణ, బంద్రెడ్డి రజనీ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

● పట్టణ సీఐ ఆర్.రాంబాబు



కరపత్రాలు చూపించి విద్యార్థులకు వివరిస్తున్న పట్టణ సీఐ ఆర్.రాంబాబు

బాపట్ల, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): మత్తుపదార్థాలకు బానిసలుగా మారి విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని పట్టణ సీఐ ఆర్.రాంబాబు తెలిపారు. ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు పట్టణంలో బుధవారం పాఠశాల, కళాశాలల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కరపత్రాలు చూపిస్తూ విద్యార్థులకు పోక్సో చట్టాలు, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల వల్ల కలిగే పర్యవసానాల గురించి అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగివుండటం వల్ల వాటి బారీగా నష్టపోకుండా ఉండవచ్చన్నారు. విద్యార్థి దశ నుంచే చట్టాల పట్ల అవగాహన కలిగివుండాలని తెలిపారు. ఎక్కడైనా ఎవరైనా విద్యార్థులు, చిన్నారులు మాదకద్రవ్యాలు సేవిస్తున్నట్లు తెలిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని చెప్పారు. ఇప్పటికే అనేక మందిని గుర్తించి ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ ఇచ్చి మార్పు తీసుకొస్తున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాలు విక్రయించినా, సేవించినా 1972 టోల్‌ఫ్రీ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ బి.భాగ్యరాణి, నారాయణస్కూల్ సిబ్బంది, ఈగల్ టీమ్ పాల్గొన్నారు.

## గోవాడ ఆలయ ఈవోగా వర్మ బాధ్యతల స్వీకరణ



గోవాడ ఆలయ ఈవోగా బాధ్యతలు స్వీకరిస్తున్న వీఎస్ వర్మ

అమృతలూరు, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): గోవాడ శ్రీబాల కోటేశ్వర స్వామి ఆలయ ఈవోగా ఎంవీఎస్ వర్మ బుధవారం బాధ్యతలు చేపట్టారు. దుగ్గిరాల, ఈమని దేవాలయాల్లో గ్రేడ్ 2 కార్యనిర్వహణాధికారిగా పనిచేస్తున్న వర్మను పదోన్నతిపై గ్రేడ్ 1 కార్యనిర్వహణాధికారిగా గోవాడ గ్రూపు ఆలయాలకు దేవదాయ, ధర్మాదాయ కమిషన్ బదిలీ చేశారు. దీంతో ప్రస్తుతం అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఈవో చిలకలూరిపేట గ్రూపు దేవాలయాల ఈవో అశోక్‌కుమార్ నుండి బాధ్యతలు స్వీకరించారు. గ్రామస్తులు మండల రమేష్, పావులూరి రమేష్, ఆలయ మాజీ ఛైర్మన్ పావులూరి సుబ్బారావులు ఈవోను కలసి అభినందనలు తెలిపారు.

## జీఎస్టీ సంస్కరణలపై విద్యార్థులకు అవగాహన సదస్సు



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న టీడీపీ మండల అధ్యక్షుడు మురళీకృష్ణ

కొల్లూరు, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం నూతనంగా చేసిన జీఎస్టీ సంస్కరణలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. బుధవారం కొల్లూరులోని జూనియర్ కళాశాలలో జరిగిన సదస్సులో టీడీపీ మండల అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ మాట్లాడుతూ, పేద, మధ్య తరగతి వర్గాలు, వ్యాపారులకు జీఎస్టీ సంస్కరణల వల్ల ఎంతో ప్రయోజనం చేకూరిందన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలతో సహా వివిధ రకాల వస్తువులపై ధరలు తగ్గడంతో దాదాపు రూ.15వేలు వరకు పేద, మధ్య తరగతి వర్గాలకు ప్రయోజనాలు చేకూరనున్నట్లు తెలిపారు. నిత్యావసరాలపై 0 నుండి 5 శాతం ఆరోగ్య సేవలు, బీమాపై జీఎస్టీ మినహాయింపు, వ్యవసాయ పరికరాలు, ట్రాక్టర్లపై ధరలు తగ్గింపు వల్ల రైతులకు ఊరట కలుగుతుందన్నారు. స్టేషనరీ, పాల ఉత్పత్తులపై జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రజలకు తక్కువ ధరల్లో అవి అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ ఎంవీ సుబ్బారావు, వైస్ ప్రిన్సిపల్ తులామాను, సచివాలయం-2 కార్యదర్శి గోపి, టీడీపీ నాయకులు తుమాటి శ్యాంబాబు, ఈమని పవన్, నాగుల శరత్, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విదేశాలలో విద్య, ఉపాధి అవకాశాలు

● జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఎం.మాధవి

బాపట్ల, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో విదేశాలలో విద్య, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు జిల్లా అధికారి ఎం.మాధవి తెలిపారు. ఖతార్ దేశంలోని దోహా నగరంలో హోమ్‌కేర్ నర్సు ఉద్యోగుల కోసం అర్హులైన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 21 నుంచి 40 సంవత్సరాలు వయసు ఉండి బీఎస్సీ, జీఎన్ఎం నర్సింగ్ విద్యార్హత కలిగి కనీసం 2 సంవత్సరాలు పని అనుభవం ఉండాలన్నారు. ఎంపికైనవారికి రూ.లక్షా 20వేలు భారత కరెన్సీ వేతనం అందిస్తారన్నారు. వేతనంతోపాటు వసతి, వైద్యం, ప్రయాణ సదుపాయం కల్పిస్తారన్నారు. ఎలాంటి ట్యాక్స్ వర్తించదన్నారు. ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా జర్మన్ లాంగ్వేజ్ ప్రోగ్రామ్ ట్రైనింగ్ పొందాలన్నారు. దీనికి రూ.లక్ష, ఏ1 నుండి బీ2 లెవెల్ వరకు ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈనెల 13వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. జర్మనీ దేశంలో ఫిజియోథెరపి ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్ ఉద్యోగాల కోసం అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ ఉద్యోగాలకు బీపీటీ ఎంపీటీ డిప్లమో డిగ్రీ ఇన్ ఆపరేషన్ థియేటర్ టెక్నాలజీ విద్యార్హత అని తెలిపారు. వీరికి 2,500 నుంచి 3000 యూరోల వేతనం అందిస్తారని తెలిపారు. అదేవిధంగా రష్యా దేశంలో మెటలర్జీ కోర్సు, అలాగే పర్మ్యులర్సీ మెటలర్జికల్ కాలేజీలో మెటలర్జీ కోర్సులో స్కాలర్‌షిప్ ద్వారా చదువుకొనేందుకు అర్హులైన యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈకోర్సు వ్యవధి 3 సంవత్సరాల 6నెలలు ఉంటుందన్నారు. 18 సంవత్సరాలు నుండి 21 సంవత్సరాల మధ్య వయసున్నవారు ఇంగ్లీష్‌లో కనీసం 75శాతం మార్కులు సాధించి ఫ్లూయెంట్‌గా మాట్లాడటం అవసరమన్నారు. ఎంపికైన వారికి ట్యూషన్‌ఫీజు, వసతి ఉచితంగా కల్పించబడుతుందన్నారు. దీనికి ఈనెల 13వ తేదీలోగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. అభ్యర్థులు తమ పాస్‌పోర్ట్, విద్యార్హతల సర్టిఫికెట్‌లు, అనుభవ ధ్రువపత్రాలు వెబ్‌సైట్‌లో రిజిష్టర్ చేసుకోవాలన్నారు. వివరాలకు జిల్లా కోఆర్డినేటర్ ఎం.బుల్లియ్యను 9346280289 నెంబరులో సంప్రదించాలని ఆమె కోరారు.



బాపట్ల వ్యవసాయ మార్కెటింగ్‌యార్డు గోదాములో భద్రపరిచిన ఈవీఎంలను పరిశీలిస్తున్న కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్, అధికారులు

## ఈవీఎం గోదాము వద్ద పటిష్ట భద్రత

● కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

బాపట్ల, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): జిల్లాకు సంబంధించిన ఈవీఎంలను భద్రపరిచిన గోదాముల వద్ద పటిష్టమైన భద్రత ఉంటుందని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. బాపట్ల వ్యవసాయ మార్కెటింగ్‌యార్డులోని గోదాములను బుధవారం ఆయన అధికారులు, రాజకీయపార్టీల నాయకులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవో పి.గ్లోరియా, తహసీల్దార్ షేక్ సలీమా, కలెక్టరేట్ ఎలక్షన్ పర్యవేక్షకులు షఫీ అహ్మద్, ఎలక్షన్ డీటీ శ్రీనివాసులు, ప్రశాంత్, దుర్గా, బీజేపీ నాయకులు కేవీ రామకృష్ణ, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గుదే రాజారావు, సీపీఎం జిల్లా కార్యదర్శి సి.హెచ్.గంగయ్య, టీడీపీ మైనార్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి ఫరీద్‌మస్తాన్, వైసీపీ నాయకులు ఇనగలూరి మాల్యాద్రి, ఆమ్ ఆద్మీ జిల్లా అధ్యక్షుడు ఆట్ల బాలాజిరెడ్డి, జనసేన నాయకులు జి.విజయమాధురి తదితరులు పాల్గొన్నారు.

## యార్డును మోడల్‌గా తీర్చిదిద్దాలి

● ఛైర్ పర్సన్ పూర్ణకుమారి



యార్డు పాలకవర్గ సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్ పర్సన్ పూర్ణకుమారి

వేమూరు, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ పరిధిలోని వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డును రాష్ట్రంలోనే మోడల్‌గా తీర్చిదిద్దాలని అందుకు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు సంపూర్ణ సహకారం ఉంటుందని పాలకమండలి సభ్యులు పూర్తి సహకారం అందించాల్సిన అవసరం ఉందని ఛైర్‌పర్సన్ గొట్టిపాటి పూర్ణకుమారి పేర్కొన్నారు. బుధవారం స్థానిక యార్డు కార్యాలయంలో పాలకవర్గ సమావేశం నిర్వహించారు. కార్యదర్శి అజయ్‌సింగ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, రైతుబంధు పథకం సౌకర్యాన్ని గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. అందుకు మండల, గ్రామాల స్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది ద్వారా రైతులకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటుచేయడం అవసరమన్నారు. ఖరీఫ్ సీజన్ ధాన్యం రైతుల వద్దకు రాకముందే యార్డు గోదాముల మరమ్మతులు చేపట్టాలన్నారు. అందుకు సంబంధించిన రూ.50 లక్షల ఖర్చు కోసంగా ప్రభుత్వం అనుమతి పొందాల్సి ఉందన్నారు. యార్డుకు అనుబంధంగా ఉన్న భట్టిప్రోలు యార్డులో జీడీసీఎంఎస్ ద్వారా విత్తనాలు, ఎరువులు అమ్మకం నిమిత్తంగా ప్రత్యేకంగా ఒక గోదామును కేటాయిస్తామన్నారు. మండలంలోని చదలవాడ, అమృతలూరు, ఇంటూరు, కొల్లూరు, అనంతవరం వద్ద కొత్తగా చెక్ పోస్టులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల నుంచి యార్డుకు ధాన్యం ఇతర పంటలు రవాణా చేసేందుకు లింకు రోడ్ల నిర్మాణాలకు అంచనాలతో కూడిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపామన్నారు. యార్డు పరిధిలో సిబ్బంది కొరతను భర్తీ చేసేందుకు ప్రభుత్వం ఆమోదాన్ని పొందాల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా అజెండాలోని అంశాలను పాలకవర్గ సభ్యులు ఆమోదం తెలిపారు. వ్యవసాయ శాఖ సంక్షేమ పథకాలు, సబ్సిడీల రూపంలో అందించే యంత్రాలు, ఇతర పరికరాలు గురించి వ్యవసాయ సహాయ సంచాలకులు లక్ష్మీ వివరించారు. పాలకవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పంట నష్టం అంచనాలపై బృందాల ఏర్పాటు



తహసీల్దార్ వెంకటేశ్వర్లు

కొల్లూరు, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): ఇటీవల వరదలకు దెబ్బతిన్న వాణిజ్య పంటల నష్టం అంచనాలు వేసేందుకు బృందాలు ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ బి.వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. కొల్లూరు, భట్టిప్రోలు మండలాల పరిధిలో పంటనష్టం నమోదుకు 14 బృందాలను జిల్లా ఉద్యాన శాఖాధికారులు నియమించినట్లు తెలిపారు. బృందంలో వీఆర్వో, సర్వేయర్, వీహెచ్ఏలు ఉంటారన్నారు. గురువారం నుంచి ఈ నెల 14వ తేదీ వరకు వరదకు దెబ్బతిన్న పంటలను నమోదు చేసి 15వ తేదీన ఆయా గ్రామ సచివాలయాలు, పంచాయతీ కార్యాలయాల వద్ద జాబితాలను ప్రదర్శనగా ఉంచుతామన్నారు. నష్టం అంచనాల నమోదుపై అభ్యంతరాలు ఉన్న రైతులు 20వ తేదీ నాటికి ఫిర్యాదులు చేస్తే వాటిపై విచారణ చేసి 21న తుది జాబితాను ఉన్నతాధికారులకు పంపుతామన్నారు. రైతులు బృందాలకు సహకరించాలని తహసీల్దార్ కోరారు.

## 7 సబ్‌స్టేషన్‌ల వద్ద సోలార్ ప్లాంట్‌లు

● ఏర్పాటుకు స్థలాల పరిశీలన ● 17 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం

అద్దంకి, అక్టోబరు8(ఆంధ్రజ్యోతి): వ్యవసాయానికి సోలార్ విద్యుత్ అందించటమే ధ్యేయంగా పీఎం కుసుమ పథకం ద్వారా చేపట్టనున్న సోలార్ ప్లాంట్‌లకు అనవరమైన స్థలాలను ఎస్ఈ ఆంజనేయులు బుధవారం పరిశీలించారు. అద్దంకి నియోజకవర్గంలో 7 సబ్‌స్టేషన్‌లకు అనుబంధంగా 17 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా ప్లాంట్‌లు ఏర్పాటుచేయనున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాలను పరిశీలించారు. సంతమాగులూరు మండలం కొమ్మాలపాడు, బల్లికురవ మండలం వి.కొప్పెరపాడు, వెలమవారిపాలెం, కొమ్మినేనివారిపాలెం, అద్దంకి మండలం సాధునగర్, శంకవరప్పాడు, కుంకుపాడు సబ్‌స్టేషన్‌ల సమీపంలో రైతుల వద్ద నుంచి భూములు లీజుకు తీసుకొని సోలార్ ప్లాంట్‌లు ఏర్పాటు చేయనున్నారు. ఎస్ఈ ఆంజనేయులు, ఈఈ నల్లూరి మస్తాన్‌రావులు ఎకోరన్ ఎనర్జీ ప్రతినిధులతో కలిసి ఆయా ప్రాంతాలను పరిశీలించారు. డీఈఈలు సురేంద్రబాబు, దామోదరం, డివిజన్ కార్యాలయం ఏఈ బాలకోటేశ్వరరావు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతోనే తరగతుల నిర్వహణ

● ఎన్‌సీసీ డిప్యూటీ డైరక్టర్ జనరల్

చీరాల, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): క్రమ శిక్షణతోనే ఎన్‌సీసీ శిక్షణ తరగతుల నిర్వహణ జరగాలని ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ఎన్‌సీసీ డిప్యూటీ డైరక్టర్ జనరల్, ఎయిర్ కమాండర్ నర్సింగ్ సైలానీ అన్నారు. బుధవారం చీరాల 23(ఏ) బెటాలియన్‌లో వార్షిక తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా గుంటూరు గ్రూప్ కమాండర్ కల్నల్ ఎస్ దూబే, కమాండింగ్ అధికారి గోపాల్ త్రిపాఠీ, అడ్మినిస్ట్రేటివ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ ఎన్ఎస్ పార్మర్‌లతో కలిసి రికార్డులు పరిశీలించారు. శిక్షణ తరగతుల పురోగతిపై ఆరా తీశారు. ఎన్‌సీసీ కాలనీని పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అధికారులు రాజు, అంజిరెడ్డి, దివ్య, అవతార్ సింగ్, రణ్‌వీర్ సింగ్, ట్రైనర్స్ సబూర్, రమేష్,ఎన్‌సీసీ క్యాడెట్స్ పాల్గొన్నారు.



మిర్చి యార్డులో దిగుమతి దుకాణాల చుట్టూ వర్షపు నీరు

# వర్షమొస్తే.. క్రయవిక్రయాలు బంద్

**● మిర్చి యార్డులో నిలిచిపోతున్న వర్షపు నీరు**

గుంటూరు, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): వర్షం కురిసిన ప్రతిసారి మిర్చి యార్డులో వరదనీరు భారీగా చేరి నిలబడిపోతోంది. దీంతో కమీషన్ ఏజెంట్లు దుకాణాల వద్దకు వెళ్లలేని పరిస్థితి తలెత్తుతోంది. అలానే మిర్చి టిక్కీలు కూడా తడిసిపోయి రైతుకు నష్టం కలుగుతోంది. వర్షం నీరు నిలబడిన రోజున లావాదేవీలు ఆగిపోతున్నాయి. దీనంతటికి కారణం యార్డులో సరైన డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడమే. ఏటా రూ. 100 కోట్లకు పైగా ఆదాయాన్ని కూడబెట్టుకునే మిర్చి యార్డులో డ్రెయిన్లు చిన్నవిగా మారడంతో వర్షపు నీరు బయటకు ప్రవహించకుండా వేలం కేంద్రాల చుట్టూత చేరుతోంది. రాబోయే సీజన్‌ని దృష్టిలో పెట్టుకుని సత్వరమే డ్రెయినేజీ వ్యవస్థని మెరుగుపరచాల్సిన పరిస్థితి ఉత్పన్నమైంది.



# ప్రకృతి వ్యవసాయం ప్రశంసనీయం

**● ముగిసిన బ్రెజిల్ బృందం రాష్ట్ర పర్యటన**

కొల్లిపర, గుంటూరు సిటీ, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రైతు సాధికార సంస్థ అమలు చేస్తున్న 'ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవ సాయం' పనితీరు ప్రశంసనీయం అని బ్రెజిల్ బృందం పేర్కొంది. ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచుకునేందుకు వారం రోజుల పాటు పర్యటించిన బ్రెజిల్, శ్రీలంక, యుఏఈ దేశాలకు చెందిన ప్రతినిధి బృందం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించింది. ఈ పర్యటనలో చివరి రోజు బుధవారం గుంటూరు జిల్లా మంగళగిరి మండలం నూతక్కి గ్రామం, కొల్లిపర మండలం అత్తోట గ్రామాల్లో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రాజకుమారి ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. తొలుత నూతక్కి గ్రామంలో రైతు కల్లం శ్రీనివాసరెడ్డి పసుపు, అరటి పంటల ఏ -గ్రేడ్ మోడల్‌ను బ్రెజిల్ బృందం సందర్శిం చింది. రైతు అనుసరిస్తున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా తమకు విలువైన పరిజ్ఞానం లభించిందని బృందం తెలిపింది. తక్కువ పెట్టుబడి, శ్రమతో అధిక దిగుబడి సాధించే తత్వాన్ని మెచ్చుకుంది. రసాయన, ప్రకృ తి వ్యవసాయం పద్ధతుల్లో సాగు చేసిన పసుపు పంటలను బృంద సభ్యులు పోల్చి పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయం క్షేత్రం జీవంతో నిండినట్లు కనిపించగా, రసాయన క్షేత్రాల్లో పంట ఆరోగ్యకరంగా లేనట్లు గమనిం చారు. అనంతరం బృందం అత్తోట గ్రామానికి వెళ్లి ఎన్. రోశయ్య అనే రైతులు సాగు చేస్తున్న అయిదు అంచెల ప్రకృతి వ్యవసాయ మోడల్‌ను సందర్శించారు. ఈ క్షేత్రంలో వరి పంట బ్లాక్‌లో ద్రవ జీవామృతం ఉప యోగించిన విధానం తెలుసుకున్నారు. రైతు సాధికార సంస్థ చీఫ్ టెక్నాలజీ, ఇన్నోవేషన్ అధికారి లక్ష్మ నాయక్ రైతులు సాగు చేసిన మోడల్స్ గురుంచి వివరించారు. చివరిగా భూమి భారతి శిక్షణ కేంద్రంలో నేర్చుకున్న ఘన జీవామృతాన్ని బృంద సభ్యులు స్వయంగా తయారు చేశారు. ఆర్వై ఎస్ఎస్ సీనియర్ అధికారి వాణిశ్రీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



కొల్లిపర మండలం అత్తోట గ్రామంలో బ్రెజిల్ బృందం

# పక్షం రోజులకోసారి ఎంపీడీఓల పనితీరుపై సమీక్ష

**● జడ్పీ సీఈఓ జ్యోతి బసు**

గుంటూరు సిటీ, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): పక్షం రోజులకు ఒకసారి ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ఎంపీడీఓల పనితీరు పై టూర్ డైరీ ఆధా రంగా సమీక్ష నిర్వహిస్తామని జడ్పీ సీఈఓ వీర్ల జ్యోతి బసు తెలిపారు. బుధవారం గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో స్థానిక సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు - క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ అనే అంశంపై ఎంపీడీఓలు, డిప్యూటీ ఎంపీడీఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ సీఈఓ మాట్లాడుతూ ఎంపీడీఓ ల టూర్ డైరీ గతంలో మాదిరిగా యాంత్రికంగా కాకుండా ప్రతి అడుగూ గ్రామీణ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు - క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ సాధించే దిశగా ఉండాలన్నారు. చెత్త సేకరణ అంశంలో గుంటూరు జిల్లా రాష్ట్రంలోనే నంబరు వన్ స్థానం లో ఉందని సీఈఓ వెల్లడించారు. అయినా.. ప్రజల సంతృప్తి స్థాయిని 95 శాతానికి చేరుకునేలా చేయాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛ రథం పర్యవేక్షణ బాధ్యత పూర్తిగా ఎంపీడీఓలదే అని ఆయన స్పష్టం చేశారు. జిల్లా పంచాయతీ అధికారి బీవీ నాగ సాయికుమార్ మాట్లాడుతూ చేసిన పనిని యాప్‌లో నమోదు చేయాలన్నారు. పారిశుధ్యం మెరుగు పరచకపోతే అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు.

**ఎంపీడీఓలపై సీఈఓ ఆగ్రహం**

సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి సీరియస్‌గా మాట్లాడు తుండగా.. కొందరు ఎంపీడీఓలు, డిప్యూటీ ఎంపీడీఓలు ముచ్చట్లతో మునిగిపోవడాన్ని సీఈఓ గమనించారు. ప్రభుత్వం ఎంతో మంచి లక్ష్యంతో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేస్తే కొందరు ముచ్చట్లు పెట్టుకోవడం, మరికొందరు సెల్ ఫోన్లలో మునిగిపోవడం ఏంటని నిలదీశారు. ఇలా ఇష్టానుసారం ప్రవర్తించే వారిపై కఠినంగా ఉంటామని స్పష్టం చేశారు.




మాట్లాడుతున్న జడ్పీ సీఈఓ జ్యోతి బసు, డీపీఓ నాగసాయి కుమార్

నివేదికలు సరైన సమయంలో పంపని అధికారులకు కూడా సీఈఓ జ్యోతి బసు హెచ్చరికలు జారీ చేశారు. నిర్లక్ష్యంగా ఉంటే పేపర్‌పై పెన్ను పెట్టాల్సి వస్తుందని స్పష్టం చేశారు.

## ఏఓల ప్రమోషన్ ఫైల్‌కు మోక్షం

**● ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఆదేశాలతో జడ్పీ సీఈఓ చర్యలు**

**● నేడు ఉత్తర్వులు వెలువడే అవకాశం**


గుంటూరు సిటీ, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఆదేశాలతో ఐదు నెలలుగా నిలిచిన ఏఓల ప్రమోషన్ ఫైల్‌లో కదలిక వచ్చింది. జడ్పీ సీఈఓ వి.జ్యోతి బసు ప్రమోషన్‌ల వ్యవహారంపై చర్చించేందుకు బుధవారం ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఆయా సెక్షన్‌ల ఏఓలు శామ్యూల్ పాల్, రాజా రత్నం, పూర్ణ చంద్రారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ కూచిపూడి మోహన్‌రావు పాల్గొన్నారు. 12 ఖాళీల్లో 11 పోస్టులను ప్రమోషన్ ప్రక్రియ ద్వారా భర్తీ చేయాలని సమావేశంలో నిర్ణయించారు. 30 మంది సీనియర్ అసిస్టెంట్ లతో ప్యానల్ రూపొందించి.. వారిలో ప్రస్తుతం అర్హత కలిగిన 11 మందికి ప్రమోషన్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. దానికి సంబంధించిన ఫైల్‌ను వెంటనే సిద్ధం చేసి తనకు పంపాలని సీఈఓ ఏ సెక్షన్ అధికారులను ఆదేశించారు. సీఈఓ పరిశీలన అనంతరం ఈ ఫైల్ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా వద్దకు వెళ్లనుంది. ఆమె అనుమతి పొందిన తర్వాత ప్రమోషన్ ఉత్తర్వులు వెలువడనున్నాయి. గురువారం సాయంత్రానికి ప్రమోషన్ ఫైల్‌కు మోక్షం లభించనుంది.

## రేపు రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలు

గుంటూరు(తూర్పు), అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): ఏపీ స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో శుక్రవారం 8వ రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ సభ్యులు లక్ష్మీనారాయణ, రమణరావు, సత్యనారాయణ బుధవారం తెలిపారు. స్థానిక లక్ష్మీపురంలోని అసోసియేషన్ కార్యాలయంలో పోటీలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి, వివరాలను వెల్లడించారు. అండర్-25 నుంచి అన్ని విభాగాల్లో ఈ పోటీలు జరుగుతాయని చెప్పారు. క్రీడా కారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఆస్తిపన్ను.. ఆన్‌లైన్ చెల్లింపుల్లో వెనకడుగు!

**అవగాహన కల్పనలో చొరవ చూపని పంచాయతీ కార్యదర్శులు**



పిడుగురాళ్ల, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీలో ఇంటి పన్ను చెల్లింపునకు ప్రభుత్వం కొత్త విధానం అమలులోకి తెచ్చింది. కానీ, చెల్లింపుదారులకు సరైన అవగాహన కల్పించకపోవడంతో గ్రామ పంచాయతీలు వసూళ్లలో వెనుకబడి పోతున్నాయి. ఇప్పటిదాకా గ్రామాల్లో ఆస్తి పన్ను చెల్లించాలంటే పంచాయతీ కార్యాలయానికి వెళ్లి సంబంధిత కార్యదర్శికి నగదు చెల్లించి, రసీదు తీసుకునేవారు. ఆ విధంగా చెల్లించిన రసీదులు ఎంతోకాలం భద్రపరచలేక పన్నుదా రులు ఇబ్బంది పడేశారు. రసీదులు కనిపించకపోతే.. మొత్తం పన్ను చెల్లించాలంటూ.. పంచాయతీ కార్యదర్శులు గృహ యజమానుల ముక్కు పిండి వసూలు చేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. పన్ను వసూళ్లలో సిబ్బంది కూడా చేతివాటం ప్రదర్శించేవారు. ఖజానాకు నగదు జమచేయకుండా సొంతానికి వాడుకునేవారు. మరికొందరు కార్యదర్శులు నకిలీ రసీదులు గృహ యజమానులకు అందించి ఆ నగదును సొంతానికి వాడుకున్న సందర్భాలూ ఉన్నాయి. ఇలాంటి అవకత వకలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం ఆస్తి పన్నుకు డిజిటల్ నంబరును కేటాయించింది. యూపీఐల ద్వారా లేక ఆన్‌లైన్‌లో డిజిటల్ నెంబరు ఆధారంగా.. ఆస్తి పన్ను చెల్లించే అవకాశం కల్పించింది. స్వర్ణ పంచాయత్ ఏపీసీఎఫ్ఎస్ఎస్ ఇన్ లాగిన్ హౌస్‌టాక్స్ పేమెంట్ అనే వెబ్ సైట్‌లో ఆస్తి పన్నును చెల్లించుకునే విధంగా పోర్టల్‌ను రూపొందించారు. ఈ పోర్టల్ ఓపెన్ అయ్యాక సంవత్సరం, జిల్లా, మండలం, పంచాయతీ ఎంపిక చేసుకొని ఆస్తి అసెస్మెంట్ నంబర్, యజమాని పేరు, డోరు నంబరు ద్వారా ఏదో ఒకటి ఎంపిక చేసుకొని ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా పన్నును చెల్లించుకునే విధానాన్ని పంచాయతీరాజ్ శాఖ అందుబాటులోకి తెచ్చింది. పన్ను చెల్లించాక రసీదు పొందే విధానం కూడా ఉంది.

**తగ్గిన అవగాహన..**

గ్రామ పంచాయతీల్లో ఆస్తిపన్ను వసూళ్లలో.. పంచాయతీరాజ్‌శాఖ తీసుకొచ్చిన నగదు రహిత లావాదేవీల విధానంపై అవగాహన కల్పించడంలో పంచాయతీ కార్యదర్శులు వెనుకబడి ఉన్నారు. పంచాయతీ కార్యదర్శులు కూడా తమ వద్దకు వచ్చిన వారికే ఆన్‌లైన్ చెల్లింపు చేసి రసీదు ఇస్తున్నారు. కార్యా లయాలకు రాకుండా నగదు రహిత లావాదేవీలపై అవగాహన కల్పిస్తే పంచాయతీలకు ఆదాయంతో పాటు మార్చి నాటికి ఆస్తిపన్ను చెల్లింపులు త్వరితగ తిన వసూలవుతాయనే ఆలోచనలో వెనుకబడ్డారు.

## అదృష్టం బాగుండి బయటపడ్డారు..లేకుంటే!



బస్సుపై పడ్డ విద్యుత్ స్తంభం

అమరావతి, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): అదృష్టం బాగుండి 35 మంది ప్రయాణికులు భారీ ప్రమాదం నుంచే బయటపడ్డారు. గుంటూరు నుంచి ప్రయాణికులతో అమరావతికి ఏపీ 39యూజడ్ 5677 నంబరు గల ఆర్టీసీ పల్లెవెలుగు బస్సు వస్తోంది. ఈ క్రమంలో ఎండ్రాయి గ్రామ సమీపంలో రోడ్డు వెంబడి 33 కెవీ విద్యుత్ స్తంభం కూలి ఒక్కసారిగా బస్సుపై పడింది. స్తంభం పడే సమయంలో విద్యుత్ సరపరా నిలిచిపోవడంతో బస్సులో ఉన్న ప్రయాణికులకు భారీ ప్రమాదం తప్పింది. ముందుగా చింతచెట్టు కూలి విద్యుత్ తీగలమీద పడటంతో ఆ ధాటికి స్తంభం కూలింది. చెట్టు తీగలపై పడగానే విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ అయి కరెంటు పోయింది. దీంతో బస్సుకు విద్యుత్ సరపరా కాలేదు. స్తంభం పడగానే.. బస్సులో ఉన్న ప్రయాణికులు భయాందోళనతో కిందకి దిగిపోయారు. సమాచారం తెలుసుకున్న పోలీసు, విద్యుత్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని.. బస్సుపై పడ్డ స్తంభాన్ని తొలగించారు.

## సెపక్ తక్రా జిల్లా జట్ల ఎంపిక

సత్తెనపల్లి రూరల్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని నంది గామ జడ్పీ హైస్కూల్లో బుధవారం పల్నాడు జిల్లా సెపక్ తక్రా జూని యర్ బాలబాలికల జట్లను ఎంపిక చేశారు. ఈ ఎంపికలకు జిల్లా నలు మూలల నుంచి క్రీడాకారులు పాల్గొనగా వారి ప్రతిభ ఆధారంగా ఎంపిక చేసినట్టు కార్యదర్శి పీ శివరామకృష్ణ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 11, 12 తేదీల్లో చీరాలలో జరిగే రాష్ట్ర స్థాయి జూనియర్ సెపక్ తక్రా చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఎంపికల ప్రక్రియలో వ్యాయామ ఉపాధ్యాయులు గండు సాంబశివరావు, కే కిరణ్ కుమార్, అనీల్ దత్త నాయక్, కోచ్‌లు చిరంజీవి, రవి, శివలు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల కేసుల దర్యాప్తు మెరుగుపరచాలి : ఎస్పీ

గుంటూరు, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): గంజాయి ఇతర మాదకద్రవ్యాల కేసుల్లో చట్టపరమైన నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశించారు. నిందితులకు శిక్షలు పడేవిధంగా కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని, సీజ్ చేసిన మాదకద్రవ్యాల నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలని ఎస్పీ సూచించారు. గంజాయి కేసుల్లో న్యాయస్థానాల్లో నిందితులకు శిక్షలు విధించేందుకు, దర్యాప్తు అధికారులు స్పష్టమైన సాక్ష్యాధారాలు సమర్పించాలనే దిశగా దృష్టి సారించాలని సూచించారు. ఈ మేరకు బుధవారం జిల్లా ఈగల్ ఐజీ రవికృష్ణ, ఎస్పీ ఆదేశాల మేరకు, జిల్లా పోలీస్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో 'ఈగల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' లో భాగంగా జిల్లా శిక్షణ కేంద్రం ఈగల్ విభాగం ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్‌ల రైటర్లు, ఈగల్ విభాగ సిబ్బందికి ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదకద్రవ్యాల నియం త్రణ చట్టం ప్రకారం గంజాయి, ఇతర మాదకద్రవ్యాల సీజ్, స్టోరేజ్, శాంపిలింగ్, డిస్పోజల్ వంటి దశల్లో పాటించ వలసిన చట్టపరమైన విధానాలపై సవివరంగా అవగాహన కల్పించారు.

# విద్యార్థుల ఉత్తీర్ణతే ఉపాధ్యాయుల విజయం

**● జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా**

వినుకొండ, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): తమ విద్యార్థుల ఉత్తీర్ణతే ఉపాధ్యాయుల విజయానికి కొలమానమని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా పేర్కొన్నారు. వినుకొండ మండలంలోని వివేకానంద డీఎడ్ కాలేజీలో మెగా డీఎస్సీ - 2025లో ఎంపికైన నూతన ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో బుధవారం కలెక్టర్ పాల్గొన్నారు. నూతన ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పిల్లల నేపథ్యాన్ని గుర్తించి పాఠాలు బోధిం చాల్సిన అవసరం ఉంటుందన్నారు. ఇంటి పనుల్లో తల్లిదండ్రులకు సాయం చేస్తూ చదువుకునే పేద పిల్లలకు.. కార్పొరేట్ స్కూల్స్‌లోని పిల్లలకు తేడాలుంటాయన్నారు. విద్యార్థులను ప్రతిభ ఆధారంగా తరగతులుగా విభ జించి.. అందరినీ ఉత్తీర్ణులను చేయాలన్నారు.

**నరసరావుపేట శిక్షణ కేంద్రం డీఈఓ తనిఖీ**

గుంటూరు(విద్య), అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): నరసరావు పేట వాగ్దేవి జూనియర్ కాలేజీలోని రామన్ భవన్‌లో జరుగుతున్న నూతన ఉపా ధ్యాయుల శిక్షణ తరగతులను పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.చంద్రకళ బుధవారం తనిఖీ చేశారు. ఉపాధ్యాయులందరూ మారు తున్న కాలానికి అనుగుణంగా విద్యాబోధన చేయాలని సూచించారు. ఇన్‌చార్జిలు ఎండీ ఖాసీం, గోవిందరాజులు, వెంకటరావు, సుధా రాణి, పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులకు సూచనలిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

# ఉపాధిలో బోగస్‌కు చెక్

**జాబ్ కార్డులకు ఈకేవైసీ**

**ముఖ ఆధారిత హాజరుతో..అర్హులకు న్యాయం**

సత్తెనపల్లి, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకంలో బోగస్‌ల ఏరివేతపై ప్రభుత్వం దృష్టి సారించింది. అనర్హుల జాబ్ కార్డులను తీసివేయడంతో పాటు దొంగ మస్టర్లకు చెక్ పెట్టాలన్న ప్రధాన లక్ష్యంతో ముందుకు వెళ్తోంది. కార్డులను ఈకేవైసీ చేయాలని ఆదేశించడంతో.. డ్వామా అధికారులు సత్తెనపల్లి సబ్ డివిజన్‌లో ఈ ప్రక్రి యలో నిమగ్నమయ్యారు. ఏటా నిర్వహిస్తున్న సామాజిక తనిఖీల్లో బోగస్ మస్టర్ల మాయా జాలం వెలుగు చూస్తోంది. క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న కూలీలకు, వాస్తవంగా హాజరవుతున్న సంఖ్యకు పొంతన ఉండడం లేదు. పలు చోట్ల బోగస్ హాజరును నమోదు చేస్తున్నారు. అటు వంటి వారి పేర్లతో హాజరు వేసి నిధులు దిగ మింగుతున్నారు. ఇలాంటి అక్రమాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం ఈకేవైసీ ప్రక్రియను చేపట్టింది. అలాగే ముఖ హాజరు అమలు చేయాలని నిర్ణయించింది. దీని వల్ల పథకంలో యంత్రాల వినియోగంతో పాటు పని ప్రదేశాల మార్పు, దొంగ ఫొటోలు, ఒకరికి బదులు మరొకరు పనులకు రావడం, కూలీల సంఖ్యను అధికంగా చూపటం వంటి వాటికి బ్రేక్ పడుతుందని అధికారులు భావిస్తున్నారు. దీంతోపాటు నకిలీ జాబ్ కార్డులు వెలుగు చూసే అవకాశం ఉంది.



**తగ్గనున్న మెటీరియల్ కోటా నిధులు**

ఉపాధి హామీ పథకం ద్వారా చేసే మొత్తం పనుల అంచనాలో 60 శాతం కూలీలు చేయాల్సి ఉంది. మిగతా 40 శాతం నిధులను కేంద్రం మెటీరియల్ కోటా కింద ఇస్తుంది. కూలీలు చేసిన పని ప్రకారమే మెటీరియల్ కాంపొండెంట్ నిధులు వస్తాయి. కూలీల సంఖ్యను పెంచాలని అధికారుల పై ఒత్తిడి ఉండటంతో ఇప్పటి వరకు ఏదో విధంగా కూలీల నమోదు అధికంగా చూపుతున్నారు. వేలి ముద్రలు, ముఖ ఆధారిత డిజిటలైజేషన్ కార్యక్రమం ద్వారా బోగస్ కూలీల సంఖ్య తగ్గి పోనుంది. దీంతో మెటీరియల్ కాంపౌండ్ నిధులు కూడా తగ్గి పోతాయని పలువురు అంటున్నారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి కూలీ వివరాలను ఉపాధి హామీ పథకం సిబ్బంది గ్రామాల్లో నమోదు చేస్తున్నారు. కూలీల వేలి ముద్రలు, ఐరిష్, ముఖం డిజిటలైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీని వల్ల నిజమైన కూలీలకు న్యాయం జరుగుతుంది. చేసిన పనిని బట్టి కూలీలకు అధిక వేతనం కూడా లభిస్తుంది.




ట్రాప్ కెమేరాలను ఏర్పాటు చేస్తున్న బీట్ ఆఫీసర్ నవీన్

## చిరుత ఆచూకీ కోసం ట్రాప్ కెమెరాలు

వెలిగండ్ల, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి) : చిరుత సంచార ప్రాంతాల్లో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారి ఫారెస్ట్ ఉమామహేశ్వరరెడ్డి చెప్పారు. మండలంలోని ఇమ్మడిచెరువు, రాళ్లపల్లి గ్రామాల ప్రాంతాల్లో చిరుత పులి సంచరిస్తున్నట్లు తెలుసుకున్న అటవీశాఖ అధికారులు ఆచూకీ కోసం బుధవారం ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఈ సందర్భంగా అధికారులు అనుమానిత ప్రాంతాలను సందర్శించి రైతుల నుంచి వివరాలు సేకరించారు. చిరుత పులి సంచరిస్తూ.. రైతులకు కనిపించిన ప్రాంతాల్లో ట్రాప్ కెమారాలు ఏర్పాటు చేశామన్నారు. చిరుత పులి కనిపిస్తే వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నవీన్ పాల్గొన్నారు.



కలెక్టర్ రాజాబాబుకు మొక్క ఇస్తున్న సీడబ్ల్యూసీ చైర్మన్ రామాంజనేయులు

## కలెక్టర్‌ను కలిసిన సీడబ్ల్యూసీ చైర్మన్

ఒంగోలు కలెక్టరేట్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి) : కలెక్టర్ రాజాబాబును జిల్లా బాలల సంక్షేమ కమిటీ(సీడబ్ల్యూసీ) చైర్మన్ వేమే రామాంజనేయులు మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో బుధవారం కలెక్టర్ రాజాబాబుకు మొక్కను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా పిల్లలరక్షణ, సంరక్షణ, పునరావాసం, సంక్షేమం, దత్తత ప్రక్రియ, ఫోస్టర్ కేర్, ఆఫ్టర్‌కేర్, చిల్డ్రన్స్ కేర్ తదితర అంశాలను ఈ సందర్భంగా ఆయన కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

## విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

పొన్నలూరు, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చెన్నుపాడు గ్రామంలో విద్యుదాఘాతంతో మనకే తిరుపాలు (49) బుధవారం మృతి చెందారు. తిరుపాలు తన మిత్రులతో కలిసి గ్రామంలో ఉన్న పాలేరు వాగుకు వెళ్లి చేపలు పట్టుకుని తిరిగి వస్తుండగా కాలికి కరెంట్ తీగ తగిలింది. దాన్ని చేత్తో పట్టుకొనగా కరెంట్ షాక్ తగిలి తిరుపాలు పడిపోయాడు. స్థానికులు ఆటోలో కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించగా డాక్టర్ పరీక్షించి తిరుపాలు మరణించినట్లు తెలిపారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందిచడంతో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనుక్ తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు

## కేన్సర్ అనుమానిత కేసులను వైద్యాధికారికి బదలాయించాలి

ఒంగోలు కలెక్టరేట్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో జరుగుతున్న కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షల్లో అనుమానితులు ఉంటే వెంటనే సంబంధి వైద్యాధికారులకు రెఫర్ చేయాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు అదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని వైద్యశాఖ సమావేశపుహాలులో బుధవారం ప్రోగ్రామ్ అధికారులు, ఆశాలు, ఏఎన్ఎంలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బెస్ట్ కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షల నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. స్క్రీనింగ్ పరీక్షల్లో కేన్సర్ ఉన్నట్లు అనుమానాలు ఉంటే వెంటనే జీజీహెచ్‌లో ఏర్పాటు చేసిన ప్రివెంటివ్ అంకాలజీ యూనిట్‌కు సమాచారం అందించాలన్నారు. రొమ్ము కేన్సర్‌పై అవగాహన కల్పించడంతో పాటు పోస్టర్లను జనసంచారం ఉన్న ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలన్నారు.

# వీఆర్వో కుమారుడిపై కేసు

● ఆర్మీ జవాన్ నుంచి నగదు వసూలు ● బాధితుడి ఫిర్యాదుతో వెలుగులోకి ● పోలీసుల అదుపులో నిందితుడు

పీసీపల్లి, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి) : తండ్రి ఉద్యోగాన్ని అడ్డుపెట్టుకుని షాడో వీఆర్వోగా చెలామణి అవుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రైతుల నుంచి అందిన మేర దండుకుంటున్న వీఆర్వో తనయుడిపై పీసీపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై జి.కోటయ్య తెలిపిన వివరాల మేరకు... పెదయిర్లపాడు గ్రామానికి చెందిన అద్దంకి విజయ్(ఆర్మీ జవాన్) అతని కుటుంబ సభ్యులు రామయ్య, బాలయ్య, సుందరం, దావీదు, వినోద్ బాబు, పేరయ్య, విశ్రాంతమ్మలకు సర్వేనెంబరు 1769/2, 255, 1619/2, 1430/2, 735/1లో భూములు ఉన్నాయి. ఆ భూములకు సంబంధించి పట్టాదారు పాసుపుస్తకాల కోసం ప్రస్తుతం పెదఅలవలపాడు వీఆర్వోగా పనిచేస్తున్న సుబ్బారావు 2023లో పెదయిర్లపాడు వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న సమయంలో ఆయనను సంప్రదించారు. ఆ సమయంలో అక్కడే ఉన్న వీఆర్వో తనయుడు సత్యనారాయణ అలియాస్ సత్యం తాను పాసుపుస్తకాలు చేయిస్తానని, అందుకు రూ.3.10లక్షలు ఖర్చు అవుతుందని విజయ్ అతని కుటుంబసభ్యుల నుంచి నగదు తీసుకున్నాడు. అందులో రూ.1.40లక్షలు ఆర్మీ జవాన్ విజయ్ నుంచి ఫోన్‌పే ద్వారా తీసుకున్నాడు. నగదు తీసుకున్నప్పటికీ పాసుపుస్తకాలు ఇవ్వలేదు. ఆలస్యమయ్యేకొద్దీ బాధితుడు విజయ్ వీఆర్వో తనయుడిపై ఒత్తిడి చేయగా ఈ ఏడాది జూన్‌లో తానుతీసుకున్న నగదులో 80వేల రూపాయలను తిరిగి ఇచ్చేశాడు. అప్పటినుంచి మిగిలిన నగదు ఇవ్వాలని అడుగుతున్నా చెల్లించకపోగా ఆర్మీ జవాన్ విజయ్‌ను మీరు ఏం చేసుకుంటారో చేసుకోమని సత్యం బెదిరింపులకు దిగాడు. బాధితుడు విజయ్ ఈ విషయాన్ని తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లి ఆ తర్వాత పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు వీఆర్వో తనయుడు సత్యనారాయణ అలియాస్ సత్యంపై ఎస్సై కోటయ్య చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బుధవారం రాత్రి అతనిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

# కబ్జా కాటు

రూ.100 కోట్ల విలువైన భూముల స్వాహా

ఆక్రమణల చెరలో దర్శిలోని కాటేరువాగు, జోమ్ కాలువ

చెలరేగిపోతున్న అక్రమార్కులు

వైసీపీ హయాంలో విచ్చలవిడితనం

జలదిగ్బంధం అవుతున్న లోతట్టు ప్రాంతాలు

ఇబ్బందులు పడుతున్న ప్రజలు

ఏ ప్రభుత్వం వచ్చినా తొలుత హడావుడి..

ఆ తర్వాత అధికారులు మౌనం

**దర్శి పట్టణంలోని కాటేరు వాగుతోపాటు జోమ్ కాలువ పరివాహక ప్రాంతాలు కబ్జా కోరల్లో నలిగిపోతున్నాయి. అవి ఆక్రమణలతో కుంచించుకుపోవటంతో వర్షాలు పడినప్పుడు సమీప ప్రాంతాలన్నీ జలదిగ్బంధంలో చిక్కుకుంటున్నాయి. అంతేగాక ఆ ప్రభావంతో కొన్ని ప్రధాన రహదారులపై సైతం నీరు పోటెత్తి రాకపోకలు నిలిచిపోతున్నాయి. కొన్నేళ్లుగా దశల వారీగా ఆక్రమణలు సాగుతూ చివరకు వాగులు పూర్తిగా కనుమరుగయ్యాయి. సుమారు వంద కోట్ల రూపాయల విలువైన వాగుల భూములు అక్రమార్కులు స్వాహా చేసి యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేసినట్లు అంచనా. ప్రభుత్వాలు మారినప్పుడల్లా తొలుత హడావుడి చేయటం ఆ తర్వాత వదిలేయటం షరామామూలైంది.**



ఆక్రమణలతో కుంచించుకుపోయిన కాటేరువాగు

దర్శి, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి) : దర్శి-పొదిలి రోడ్డులోని కాటేరువాగు వంద ఎకరాలలో విస్తరించి ఉంది. వాగుకు ఇరువైపులా ఉన్న భూములను పూర్తిగా ఆక్రమించుకొని గృహాలు, ఇతర నిర్మాణాలు చేశారు. ప్రస్తుతం వరద ప్రవాహం లేక ఆ వాగు మురుగుకాల్వగా మారింది. సుమారు 80 ఎకరాలకు పైగా వాగు ఆక్రమణదారుల చేతుల్లోకి వెళ్లింది. అక్కడ ఎకరం సగటున కోటి రూపాయలకు పైగా పలుకుతోంది. వాగు కుచించుకుపోవటంతో వర్షాలు పడినప్పుడు కిందకు నీరు వెళ్లే అవకాశం లేక దర్శి-పొదిలి రోడ్డు బ్లాక్ అవుతుంది. అక్కడ నీరు పోటెత్తి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది.

### జోమ్ కాలువ పరిధిలో సుమారు 20 ఎకరాలు మాయం

అదేవిధంగా దర్శి పట్టణంలోని అద్దంకి జోమ్ కాలువ పూర్తిగా ఆక్రమణలకు గురికావటంతో మురుగుకాల్వగా మారింది. వర్షాలు పడినప్పుడు ఈ కాలువకు వచ్చే నీరు కిందకు వెళ్లే వీలులేక వెలంవారివీధి, శివాలయం వీధి తదితర ప్రాంతాల్లోని గృహల్లోకి నీరు చేరుతుంది. రోడ్లు జలమయం అవుతున్నాయి. కొద్దిరోజుల క్రితం కురిసిన వర్షానికి శివాలయం వీధి, వెలంవారివీధి రోడ్లపై మూడు అడుగుల మేర నీరు చేరటంతో పాటు గృహల్లోకి నీరు చేరి సామాన్లు దెబ్బతిన్నాయి. రెండురోజుల తర్వాతగాని ఇళ్లలోకి చేరిన నీరు బయటకు పోలేదు. సుమారు 20 ఎకరాల విస్తీర్ణం గల జోమ్ కాలువ ఇరువైపులా ఆక్రమణలు జోరుగా ఉండడంతో ఈ దుస్థితి నెలకొంది. ఇక్కడ ఎకరా ధర రూ.2కోట్లకు పైగా పలుకుతోంది.

### వైసీపీ హయాంలో శ్రుతిమించిన ఆక్రమణలు

కొన్నేళ్లుగా అధికారులు ప్రభుత్వ భూముల రక్షణ గురించి పట్టించుకోలేదు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు విచ్చలవిడిగా జరిగిన విషయం తెలిసిందే. అంతకుముందు భయంభయంగా కొంతమేర ఆక్రమించిన అక్రమార్కులు వైసీపీ ప్రభుత్వంలో అడ్డూఅదుపు లేకుండా రెచ్చిపోయారు. అవకాశం ఉన్న మేరకు ఆక్రమించి నిర్మాణాలు చేసుకున్నారు. కాటేరువాగు, జోమ్ కాలువ ఆక్రమణల చెరలో ఇరుక్కుపోవటం వలన వాటి సమీప ప్రాంత ప్రజలు వర్షం వచ్చినప్పుడల్లా ఇబ్బంది పడుతున్నారు.

### మొత్తమ్మీద 200 ఎకరాలకుపైగా ప్రభుత్వ భూమి కబ్జా

రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆక్రమణలను తొలగిస్తారని ఆశించారు. ఇప్పుడు కూడా ఆక్రమణల తొలగింపు గురించి పట్టించుకోకపోవటంతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దర్శి- పొదిలి రోడ్డు, దర్శి-కురిచేడు రోడ్డు, దర్శి-అద్దంకి రోడ్లల్లో మొత్తం 200 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి ఆక్రమణలకు గురైంది. ఆ భూములను ఆక్రమణల చెర నుంచి తొలగిస్తే అవసరమైన అన్నీ ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి, ఇతర అవసరాలకు వీలుకల్గుతుంది. ప్రస్తుతం అనేక ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలకు అనువైన స్థలాలు లేక ఏళ్ల తరబడి అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. ఇప్పుడైనా అధికారులు దృష్టిసారించి ప్రభుత్వ భూములను కాపాడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# అద్దెల వసూళ్లలో నిర్లక్ష్యం

భారీగా పేరుకుపోతున్న బకాయిలు

గడువు దాటిన గదులకు వేలం నిర్వహించని వైనం

పాత యజమానుల నుంచి అనధికార వసూళ్లు

మున్సిపాల్టీ అధికారుల తీరుపై అనుమానాలు

మార్కాపురం, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి): 'మున్సిపాలిటీలు స్వయం సమృద్ధి సాధించాలి. ఎక్కడికక్కడ ఆదాయ వనరులను మెరుగుపర్చుకోవాలి. ఆయా మున్సిపాలిటీల అభివృద్ధికి నిధులు సమీకరించుకోవాలి.' ఇవీ పురపాలకశాఖ ఉన్నతాధికారులు పలు సమీక్షల్లో ఇస్తున్న ఆదేశాలు. కానీ మార్కాపురం మున్సిపాలిటీలో క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉంది. అదనపు ఆదాయం పెంచుకునే మాట అటుంచితే ఇప్పటికే ఉన్న లక్ష్యాలను అందుకునేందుకే ఆపసోపాలు పడుతున్నారు. బకాయిల వసూళ్ల విషయంలో మున్సిపల్ రెవెన్యూ విభాగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. రూ.లక్షల్లో బకాయిలు ఉన్నా నిమ్మకు నీరెత్తినట్లు పనిచేస్తున్నారు. అంతేకాక ఇప్పటికే గడువు తీరిపోయిన కొన్ని అద్దె దుకాణాల విషయంలో ఆ విభాగం అధికారులు, సిబ్బంది కొందరు చేతివాటం చూపుతున్నట్లు తెలుస్తోంది. కొన్ని దుకాణాలకు వేలం నిర్వహించకుండా అనధికారిక వసూళ్లకు పాల్పడుతున్నట్లు విమర్శలు ఉన్నాయి.



మార్కాపురం కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న మున్సిపాలిటీ అద్దె దుకాణాలు

### పేరుకుపోయిన బకాయిలు

మార్కాపురం పురపాలక సంఘంలో మొత్తం 47 అద్దె దుకాణాలు ఉన్నాయి. వాటికి వేలం పాట నిర్వహించి అద్దెలు నిర్ణయించారు. అద్దె దుకాణాల ద్వారా మున్సిపాలిటీకి ప్రతి సంవత్సరం రూ.48.35 లక్షల మేర ఆదాయం రావాలి. కానీ ప్రతి సంవత్సరం బకాయిలు ఉంటూనే ఉన్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరం ప్రారంభమయ్యే సమయానికి రూ.13 లక్షల మేర బకాయిలు దుకాణదారుల నుంచి రావాల్సి ఉంది. సుమారు ఆరు నెలలు కావస్తున్నా ఇంకా ఆ బకాయిల్లో 50శాతానికి మించి వసూలు చేయలేదు. ప్రస్తుతానికి బకాయిలకు సంబంధించి రూ.6 లక్షలు ఇంకా వసూలు చేయాల్సి ఉంది. బకాయిలు, ప్రస్తుత డిమాండ్ మొత్తం కలిపి రూ.61.14 లక్షలు వసూలు చేయాల్సి ఉన్నా 40 శాతం మేర మాత్రమే లక్ష్యాన్ని చేరుకోగలిగారు. దుకాణాలకు సంబంధించి అద్దెలను ఎప్పటికప్పుడు ఏ నెలకు ఆ నెల వసూలు చేయాలి. మొత్తం 47 దుకాణాల్లో మున్సిపాలిటీ కార్యాలయం చుట్టే 40 వరకు ఉన్నాయి. రెవెన్యూ విభాగంలో తగినంత మంది సిబ్బంది ఉన్నా నెలనెలా అద్దెలు వసూలు కావడం లేదు. ఆర్థిక సంవత్సరం చివర్లో హడావుడి చేసి మమ అన్పిస్తున్నారు.

### గడువు దాటిన దుకాణాలకు వేలం ఎప్పుడు..?

మున్సిపాలిటీ పరిధిలోని 47 దుకాణాల్లో ఈ మధ్యనే తొమ్మిదింటికి గడువు దాటింది. వాటికి బహిరంగ వేలం నిర్వహించి కేటాయించాల్సి ఉంది. కానీ మున్సిపాలిటీ అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. దీంతో కొందరు సిబ్బంది పాత యజమానుల నుంచి అనధికార వసూళ్లకు పాల్పడుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. వాటికి వేలం నిర్వహించకుంటే చేతివాటం చూపుకునేందుకు అవకాశం ఉంటుంది కాబట్టే ఈ విధంగా వ్యవహరిస్తున్నారని నెలనెలా అద్దెలు చెల్లించే దుకాణ యజమానులు చర్చించుకుంటున్నారు. అంతేకాక కొందరు తాము అధికారపార్టీకి చెందిన వాళ్లము కాబట్టి మా ఇష్టం వచ్చినప్పుడు ఇస్తామని అద్దెలు చెల్లించకుండా తప్పించుకుంటున్నట్లు తెలుస్తోంది. మరికొందరు వేలంలో దుకాణాలు దక్కించుకుని సబ్ లీజుకు ఇచ్చుకుని నెల నెలా అద్దెలు తీసుకుంటున్నా మున్సిపాలిటీకి మాత్రం సక్రమంగా చెల్లించడం లేనట్లు సమాచారం. అద్దెల వసూళ్లపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టిసారిస్తేనే బకాయిలు తగ్గే అవకాశం ఉంది.

## నకిలీలపై అప్రమత్తమైన ఎక్సైజ్

● విస్తృత తనిఖీలకు ఆదేశం

● పాత నేరస్థులపై నిఘా

● అధికారులకు దిశానిర్దేశం చేసిన డీసీ

ఒంగోలు క్రైం,అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): నకిలీ మద్యం వ్యవహారాన్ని రాష్ట్రప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తున్న నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ అప్రమత్తమైంది. అన్నమయ్య జిల్లా ములకలచెరువులో నకిలీ మద్యం తయారీ యూనిట్ బయటపడటంతో ఆ శాఖ ఉలిక్కిపడిన విషయం తెలిసిందే. అదేవిధంగా ఆరు నెలల క్రితం కందుకూరులో నకిలీ మద్యం భారీగా దొరికింది. కందుకూరు జిల్లా సరిహద్దులలో ఉండటంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. కందుకూరు పరిసర జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేయాలని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ హేమంత్ నాగరాజు ఆదేశించారు. బుధవారం జిల్లా ఎక్సైజ్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. స్థానిక డీసీ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎక్సైజ్ అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. నకిలీ మద్యం విషయాన్ని సీరియస్‌గా తీసుకుని పనిచేయాలన్నారు. మద్యం దుకాణాలు, బార్లలో తనిఖీలు చేయాలని సూచించారు. ముఖ్యంగా ఓల్డ్ అడ్మిరల్ బ్రాందీ, క్లాసిక్ బ్లూ, కేరళ మాల్ట్, మంజీర బ్రాండ్ల గురించి తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. అదే విధంగా స్పిరిట్ యూనిట్ల నిల్వలను కూడా పరిశీలించాలని సూచించారు. టంగుటూరు మండలం పసుముద్రలో నకిలీ మద్యం తయారీ కేంద్రం గతంలో నడిచిన విషయాన్ని ప్రస్తావించి దానికి సంబంధించిన నేరస్తులపై కూడా నిఘా ఉంచాలన్నారు. అదేక్రమంలో అన్ని మద్యం దుకాణాలతోపాటుగా, అనుమానిత ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ విజయ, ఈఎస్ ఆయేషా బేగం పాల్గొన్నారు.

## అర్హులకే.. అవకాశం

(5వ పేజీ తరువాయి)

జరగాలని ప్రభుత్వం ఆదేశించింది. దాదాపు మూడు నెలల పాటు జరిగిన ఇంటింటి సర్వే ఇటీవలే ఓ కొలిక్కి వచ్చింది. దీంతో బంగారు కుటుంబాల జాబితాపై స్పష్టత వచ్చింది. దీంతో పీ-4కు అనర్హులుగా తేలుస్తూ ఆయా కుటుంబాల వివరాలను యాప్‌లో నుంచి తొలగించే ప్రక్రియ చేపట్టారు. గతంలో ఒక్కో మార్గదర్శకుడికి కనీసం పది బంగారు కుటుంబాలను అప్పగించాలనేది ప్రభుత్వ ఉద్దేశం. అయితే ప్రస్తుతం వారి ఇష్టం ఆధారంగా ఒక బంగారు కుటుంబాన్ని కూడా పీ-4 పథకం కిందకు చేర్చనున్నారు.

### ప్రభుత్వ పథకాలపై అవగాహన...

తుది జాబితాలో చోటు దక్కించుకున్న బంగారు కుటుంబాలకు ప్రభుత్వం వైపు నుంచి అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అనే దానిపై తొలి దశ కసరత్తుపై యంత్రాంగం దృష్టి సారించింది. సాంకేతిక కారణాల వల్లనో లేక అవగాహన లేమితో వారు దరఖాస్తు చేసుకోకపోవడం వల్లనో పథకాలకు దూరంగా ఉంటే వారిని ఆయా పథకాల లబ్ధిదారుల జాబితాలో చేర్చనున్నారు. మలి దశలో భాగంగా మార్గదర్శకుల ద్వారా వారికి ఏ విధమైన తోడ్పాటు అందించాలో ఓ స్పష్టతకు రానున్నారు. తర్వాత మార్గదర్శకులను, బంగారు కుటుంబాలను ఒకే వేదిక మీదకు తెచ్చి అనుసంధానం చేసే కార్యక్రమాన్ని సచివాలయ ఉద్యోగులకు అధికారులు అప్పగించారు. ప్రస్తుతం పీ-4 జాబితా తుది రూపు తీసుకోవడం, మ్యాపింగ్ ప్రక్రియ కూడా పూర్తి కావడంతో తర్వాత ప్రక్రియలపై వడివడిగా అడుగులు పడుతున్నాయి.

## అక్రమంగా నిల్వ ఉంచిన బాణసంచా స్వాధీనం

మార్కాపురం, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి) : వడ్డె బజార్‌లోని కోటపాటి ప్రశాంత్ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన బాణసంచాను టౌన్ పోలీసులు బుధవారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు.. పట్టణ పోలీసులు వడ్డె బజారులో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ప్రశాంత్ ఇంట్లో అక్రమంగా బాణసంచా నిల్వ ఉన్నట్లు గుర్తించారు. దీంతో ప్రశాంత్‌ను అరెస్టు చేసి, మతాబులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సైదుబాబు తెలిపారు. బాణసంచా విలువ రూ.లక్షపైనే ఉంటుందని తెలిపారు.

# గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి

● దీపావళి నాటికి 8,839 గృహాలను పూర్తిచేయాలి ● కలెక్టర్ రాజాబాబు అదేశం

ఒంగోలు కలెక్టరేట్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో గృహ నిర్మాణాలను వేగవంతంగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజాబాబు.. అధికారులను అదేశించారు. అందుకు అనుగుణంగా జిల్లాలో కేటాయించిన లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేసేందుకు నిరంతరం పర్యవేక్షణ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో బుధవారం పీఎంఏవై, పీఎం జన్‌మన్ పథకాల పురోగతిపై గృహ నిర్మాణశాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాటాడారు. ముందుగా ఆయా పథకాల ద్వారా జిల్లాలో గృహ నిర్మాణాల మంజూరు, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న గృహాలను ఆశాఖ పీడీ శ్రీనివాస ప్రసాద్ పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఆయా అంశాలపై కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ దీపావళి నాటికి 8,839 గృహాలను పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం మూడు లక్షల ఇళ్ల నిర్మాణాలు చేయాలని లక్ష్యంగా నిర్దేశించినందున అందుకు అనుగుణంగా ఆయాగృహ నిర్మాణాలను వేగవంతం చేసేందుకు నిరంతరం పర్యవేక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అదేశించారు. హౌసింగ్ స్కీంలో ఆప్షన్-3 కింద లబ్ధిదారులుగా ఉన్న వారికి కూడా కాంట్రాక్టర్లు త్వరగా ఇళ్లు నిర్మించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గృహ నిర్మాణాల్లో స్పష్టమైన పురోగతిలేకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. సమావేశంలో హౌసింగ్ ఈఈలు, డీఈఈలు, ఇతర అధికారులు ఉన్నారు.



# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

● అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం ● మంత్రి బాలవీరాంజనేయ స్వామి ● ఘనంగా ఒంగోలు ఏఎంసీ ప్రమాణ స్వీకార మహోత్సవం



ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రాచగర్ల వెంకట్రావుతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

ఒంగోలు, కార్పొరేషన్, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, దానిని ఓర్వలేని వైసీపీ... ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నాలను తిప్పి కొట్టి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. ఒంగోలు వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం బుధవారం ఒంగోలులో ఘనంగా జరిగింది. స్థానిక ఏ1 ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా మంత్రి స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధికై రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ కూటమి ప్రభుత్వం డబుల్ ఇంజన్ స్పీడుతో దూసుకెళుతుందన్నారు. ఎన్నికలకు ముందుగా చెప్పిన ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తున్నట్టు చెప్పారు. రూ.2వేలు ఉన్న పింఛన్‌లను వైసీపీ ప్రభుత్వం రూ.3వేలకు పెంచడానికి ఐదేళ్లు పట్టిందని, అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలిరోజే రూ.4వేలకు పెంచిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్‌పై వైసీపీ అబద్దపు ప్రచారం చేస్తోందని, దీనిని ప్రతి ఒక్కరు తిప్పికొటాలని అన్నారు. ముఖ్యంగా మెడికల్ కాలేజీలను పీపీపీ పద్ధతిన చేపడుతుండగా, వైసీపీ అనవసరమైన నిరసనలతో అబద్ధపు మాటలతో ప్రజలను పక్కదారి పట్టిస్తోందన్నారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి పదవులు తప్పకుండా వస్తాయన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు, సమష్టిగా కృషితోనే కూటమి విజయం సాధ్యమైందని తెలిపారు. పదవులు రాలేదని అసంతృప్తి చెందవద్దని సమయం వచ్చిపుడు తప్పకుండా పదవులు వస్తాయని తెలిపారు. గత వైసీపీ హయాంలో ఎన్నో ఇబ్బందులు పడ్డామని ఆ విషయం తాను మర్చిపోనని, అందరికీ న్యాయం చేస్తానని తెలిపారు. ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు, పవన్‌కల్యాణ్ నేతృత్వంలో అభివృద్ధివైపు అడుగులు వేస్తుందని తెలిపారు. ఒంగోలు కార్పొరేషన్‌తోపాటు ఏడు మునిసిపాలిటీలలో అభివృద్ధికి కేంద్ర నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. దామచర్ల సత్య మాట్లాడుతూ రైతుల పక్షపాతి కూటమి ప్రభుత్వం అన్నారు. ఒంగోలు నగర అభివృద్ధి కోసం, రూపు రేఖలు మార్చిన ఘనత సోదరుడు దామచర్ల జనార్ధన్‌కు దక్కుతుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు జిల్లా నుంచే మొదలుతాయని తెలిపారు. టీడీపీ సత్తా ఏమిటో గతంలో ఒంగోలులో జరిగిన మహానాడుతో నిరూపించడం జరిగిందన్నారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. దామచర్ల నేతృత్వంలో ఒంగోలు మరింత అభివృద్ధి చెందాలన్నారు. కనిగిరి శాసనసభ్యులు కనిగిరి ఉగ్ర నరసింహారెడ్డి, ఎస్ఎన్ పాడు ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్, వై.పాలెం ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, ఒడా చైర్మన్ షేక్ రియాజ్, సాంస్కృతిక విభాగం చైర్‌పర్సన్ పొడపాటి తేజస్వి, జనసేన నాయకులు కంది రవిశంకర్, పలువురు పార్టీ శ్రేణులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వం అన్నారు. ఇదే స్ఫూర్తితో జిల్లాను మరింతగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఈ సందర్భంగా ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. అంతకముందు నగరంలోని మినీ స్టేడియం నుంచి ఏ1 ఫంక్షన్ హాలు వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.

### నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

ఒంగోలు వ్యసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, వైస్ చైర్మన్‌గా చిట్టెం వెంకట దుర్గా ప్రసాద్‌రావు, సభ్యులుగా ఉలిచి నందకుమార్‌రెడ్డి, సింగోతు కృష్ణ కుమారి, సూదనగుంట శ్రీనివాసరావు, గంగవరపు సందీప్, రేపూరి నాగమణి, యాదల కోటేశ్వరమ్మ, నుసుం ఆదిలక్ష్మి, నత్తల అనిత, బొద్దులూరి సోభ, ముత్యాల సుజాత, షేక్ అమురుల్లా, పప్పు శ్రీనివాసరావు, ఆకుతోట వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో భాగంగా టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు నూతన కమిటీని అభినందించారు.

## అవీ.. ఇవీ


కమిటీ ప్రతినిధులతో
మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ సాంబశివరావు

## గడియార స్తంభం పనులకు ప్రణాళిక

● మున్సిపల్ చైర్మన్ సాంబశివరావు

చీరాల, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో గడియార స్తంభం నిర్మాణానికి అన్నిరకాల ప్రణాళికలు సిద్ధం చేసినట్లు మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు స్పష్టం చేశారు. బుధవారం గడియార స్తంభం సాధన కమిటీ ప్రతినిధులు చైర్మన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈక్రమంలో ఏళ్ల తరబడి ఎందరికో ఆనవాళ్లను తెలియజేసే గడియార స్తంభం తొలగింపుపై విచారం వ్యక్తం చేశారు. అయితే నూతనంగా మళ్లీ కూటమి ప్రభుత్వంలో గడియార స్తంభం ఏర్పాటుకు శ్రీకారం చుట్టడంపై హర్షం వ్యక్తం చేశారు. చైర్మన్ మాట్లాడుతూ ఇప్పటికే రూ.30 లక్షలతో నిర్మించేందుకు కౌన్సిల్ ఆమోదం జరిగిందని వివరించారు. ఎమ్మెల్యే కొండయ్య ఆదేశాల మేరకు అధునాతనంగా ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు కమిటీ దృష్టికి వివరించారు. కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు సర్విశెట్టి సుబ్బరామయ్య, పుల్లయ్య నాయుడు, వడ్లమూడి ఆదినారాయణ, శ్రీనివాసరావు, వెంకటనారాయణ, ఇజ్రాయేల్ పాల్గొన్నారు.


నాగులపాలెం వద్ద హైవే రోడ్డు ప్రాంతాన్ని
పరిశీలిస్తున్న అధికారులు, రైతులు

## నాగులపాలెం హైవే రోడ్డు పరిశీలన

● ఎమ్మెల్యే ఏలూరి ఆదేశాలతో కదిలిన హైవే యంత్రాంగం

పర్చూరు, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి) :పిడుగురాళ్ల - వాడరేవు జాతీయ రహదారి మార్గంలో పర్చూరు మండల పరిధిలోని నాగులపాలెం గ్రామం వద్ద సర్వీస్ రోడ్డు లేకపోవటం, డ్రైనేజ్ కాలువ తక్కువ వెడల్పుతో ఉండటంతో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని గ్రామస్థులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దృష్టికి తీసుకుపోయారు. దీంతోపాటు వరద సమయాల్లో పంటలు ముంపునకు గురయ్యే పరిస్థితి ఉందన్నారు. గ్రామస్థులు, రైతుల సమస్యపై స్పందించిన ఏలూరి హైవే అధికారులు, కాంట్రాక్టర్లతో చర్చించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈనేపథ్యంలో బుధవారం హైవే అధికారులు, రైతులతో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వీస్ రోడ్డుతోపాటు, డ్రెయిన్ 6 మీటర్లు పెంచే విధంగా చర్యలు చేపడతామని అధికారులు రైతులకు భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఏలూరి క్యాంపు కార్యాలయ ప్రతినిధి అవిర్నేని శ్రీకాంత్, స్థానిక నేతలు కొల్లా శ్రీనివాసరావు, పోట్రు శోభన్, అడగడ్డ వెంకటేశ్వర్లు, హైవే అధికారి ఖాదర్ , నవీన్ తదితరులు పాల్గొన్నారు.


గన్నవరం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద
హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు

## రోడ్ల మరమ్మతులకు నిధుల మంజూరుపై హర్షం

యద్దనపూడి,(మార్టూరు)అక్టోబరు8(ఆంధ్రజ్యోతి):యద్దనపూడి మండలంలో గన్నవరం నుంచి పూనూరు వరకు రోడ్డు మరమ్మతులకు రూ.3 కోట్లు, అదేవిధంగా గన్నవరం నుంచి మార్టూరు వరకు రోడ్డు మరమ్మతులకు రూ.2.80 కోట్లు నిధులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావుకు కృతజ్ఞతలు తెలియచేస్తూ బుధవారం సాయంత్రం గన్నవరం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ కార్యకర్తలు,గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రెండు రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని, గత వైసీపీ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆర్అండ్‌బీ రోడ్లను ఆదునీకరించే పనిలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆర్అండ్‌బీ మంత్రి జనార్ధన్‌రెడ్డిల సహకారంతో నిధుల మంజూరుకు ఏలూరి కృషి చేశారు. దాంతో గ్రామస్థుల ఆనందానికి పట్టపగ్గాలు లేకుండా పోయాయి.


పంగులూరు ఉన్నత పాఠశాలకు
మైక్‌సెట్ అందజేస్తున్న పూర్వ ఉపాధ్యాయుడు శిరిగిరి శ్రీనివాసరావు

## ఉన్నత పాఠశాలకు మైక్‌సెట్ బహూకరణ

పంగులూరు, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి):పంగులూరు ఉన్నతపాఠశాలకు పూర్వ ఉపాధ్యాయుడు శిరిగిరి శ్రీనివాసరావు మైక్‌సెట్ బహూకరించారు. శ్రీనివాసరావు తండ్రి హనుమంతరావు జ్ఞాపకార్థం రూ. 12,500ల విలువచేసే మైక్‌సెట్‌ను బుధవారం హెచ్‌ఎం సోమేపల్లి శ్రీనివాసరావుకు అందజేశారు. తమ పాఠశాలకు విలువైన మైక్‌సెట్ బహూకరించిన పూర్వ ఉపాధ్యాయులు శిరిగిరి శ్రీనివాసరావును హెచ్‌ఎంతో పాటు పూర్వవిద్యార్థి సంఘం అధ్యక్షుడు తలపనేని రామాంజనేయులు అభినందించారు. కార్యక్రమంలో రావి శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ విద్యాసదస్సును జయప్రదం చేయండి

ఈనెల 11వతేదీన నాగులుప్పలపాడు మండలం మద్దిరాలపాడు గ్రామంలో ఏపీటీఎఫ్ మండలశాఖ నిర్వహిస్తున్న విద్యాసదస్సును జయప్రదం చేయాలని రాష్ట్ర కౌన్సిలర్ జంపని వెంకటేశ్వర్లు (జేవీఆర్), జిల్లా ఉపాధ్యక్షుడు చేజర్ల చెంచు రామారావు, కంకణాల శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. మండల ఉపాధ్యాయులు అధికసంఖ్యలో హాజరు కావాలని అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు తన్నీరు వెంకటరావు, రహంతుల్లా కోరారు

# మినీ గోకులాలను త్వరగా పూర్తి చేసుకోవాలి

● ఏపీడీ బత్తిన సింగయ్య

అద్దంకిటౌన్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): మండలంలో మినీ గోకులం పథకానికి సంబంధించి షెడ్‌లు మంజూరు అయిన లబ్ధిదారులు త్వరితగతిన గోకులం షెడ్‌లను పూర్తి చేసుకోవాలని చీరాల డివిజన్ ఏపీడీ బత్తిన సింగయ్య సూచించారు. బుధవారం మండలంలోని గోపాలపురం గ్రామంలో పర్యటించిన ఆయన గ్రామంలో నిర్మాణంలో ఉన్న మినీ గోకులం షెడ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీడీ మాట్లాడుతు చీరాల డివిజన్ పరిధిలో 385 గోకులం షెడ్‌లు మంజూరు అయ్యాయన్నారు. వాటిలో 42 పూర్తి కాగా మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. అద్దంకి మం డలంలో మొత్తం 66 గోకులం షెడ్‌లు మంజూరు అయ్యాయని వాటిలో ఇప్పటికే 20 నిర్మాణంలో ఉన్నాయని మిగిలిన లబ్ధిదారులు త్వరగా షెడ్ పనులు ప్రారంభించుకోవాలన్నారు. ముందు కట్టుకున్న వారికి నగదు చెల్లింపులు చేయడం వెంటనే జరుగుతాయని, అందరూ త్వరగా నిర్మాణాలు చేపట్టుకోవాలన్నారు. గ్రామాలలో ఉపాధి హామీ పనులకు సంబంధించి కూలీలందరూ వారి జాబ్‌కార్డుకు ఆధార్ అనుసంధానం చేసి తప్పని సరిగా ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు. గ్రామాల్లోని సంబంధిత ఎఫ్ఏ, మేట్‌లను సంప్రదించి ఉచితంగా ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. ఈకేవైసీ పూర్తి చేసుకున్న కూలీలు మాత్రమే ఉపాధి హామీ పనులు చేయడానికి వీలవుతుందని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో 25 శాతం ఈ కేవైసీ పూర్తి అయిందని, మరో రెండు రోజుల్లో 100శాతం పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఏపీవో నాగ కోటేశ్వరి, ఈసీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


గోపాలపురంలో పశువుల షెడ్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న
ఏపీడీ బత్తిన సింగయ్య

# విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు

● డీఈఈ జాన్‌థామస్


వివరాలు వెల్లడిస్తున్న విద్యుత్ శాఖ ఈఈ జాన్‌థామస్

చినగంజాం, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి) : విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని చీరాల డివిజన్ విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే.జాన్‌థామస్ హెచ్చరించారు. మండల పరిధిలోని గ్రామాల్లో ఆ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జాన్‌థామస్, విజిలెన్స్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆశాఖాధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. 34 బృందాలుగా ఏర్పడి 68 మంది సిబ్బందితో 12 గ్రామాల్లో విద్యుత్ మీటర్ల నుంచి అక్రమంగా విద్యుత్ వినియోగం, అదనపు లోడు తదితర వాటిని తనిఖీ చేశారు. అక్రమంగా విద్యుత్‌ను వినియోగించుకుంటున్న 14 మందిపై కేసు నమోదు చేసి రూ.61,500లు, అదనపు లోడు వినియోగించుకుంటున్న 17 మందిపై కేసులు నమో దు చేసి రూ.1,41,000లు, వేరొక కేటగిరిలో విద్యుత్ వినియోగించుకుంటున్న 8 మందిపై కేసు నమోదు చేసి రూ.15,700లు అపరాధ రుసుం విధించినట్లు జాన్‌థామస్ తెలిపారు. 39 మందిపై కేసులు నమోదు చేసి రూ.2,18,200లు అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ మీటర్ ఏర్పాటు చేసుకొని విద్యుత్ వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వేటపాలెం, చీరాల, పర్చూరు విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పి.శ్రీనివాసరావు, బి.హరిప్రసాద్, జె.శ్రీనివాసరావు, చినగంజాం మండల విద్యుత్ శాఖ ఇన్‌చార్జ్ ఏ.ఈ ఎల్.బ్రహ్మం, చీరాల డివిజన్ పరిధిలోని విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


ఎన్‌సీసీ కార్యాలయాన్ని
తనిఖీ చేస్తున్న డిప్యూటీ డైరెక్టర్ జనరల్ నర్సింగ్ సైలానీ

# క్రమశిక్షణతోనే తరగతుల నిర్వహణ

● ఎన్‌సీసీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్

చీరాల, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి) : క్రమశిక్షణతోనే ఎన్‌సీసీ శిక్షణ తరగతుల నిర్వహణ జరగాలని ఏపీ,తెలంగాణ రాష్ట్రాల ఎన్‌సీసీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్, ఎయిర్ కమాండర్ నర్సింగ్ సైలానీ అన్నారు. బుధవారం చీరాల 23(ఏ) బెటాలియన్‌లో వార్షిక తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా గుంటూరు గ్రూప్ కమాండర్ కల్నల్ ఎస్ దూబే, కమాండింగ్ అధికారి గోపాల్ త్రిపాఠీ, అడ్మినిస్ట్రేటివ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ ఎన్ఎస్ పార్మర్‌లతో కలిసి రికార్డులు పరిశీలించారు. శిక్షణ తరగతుల పురోగతిపై ఆరా తీశారు. ఎన్‌సీసీ కాలనీని పరిశీలించి పలు సూచనలు చేశారు. అలాగే ఏటీఎస్‌సీ -2025 కంటింజెంట్ కమాండర్‌గా వ్యవహరించి జాతీయ స్థాయిలో 2వస్థానం దక్కించేందుకు కృషి చేసిన లెఫ్టినెంట్ రాజేష్‌బాబు, ప్రత్యేక కోర్సుల్లో ఉత్తమ సేవలు అందించిన మణికుమార్, లిఖిత నందినీలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అధికారులు రాజు, అంజిరెడ్డి, దివ్య, అవతార్ సింగ్, రణవీర్ సింగ్, ట్రైనర్స్ సబూర్, రమేష్,ఎన్‌సీసీ క్యాడెట్స్ పాల్గొన్నారు.

# 7 సబ్‌స్టేషన్‌ల వద్ద సోలార్ ప్లాంట్‌లు

● ఏర్పాటుకు స్థలాల పరిశీలన

● 17 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం

అద్దంకి, అక్టోబరు8(ఆంధ్రజ్యోతి): వ్యవసాయానికి సోలార్ విద్యుత్ అందించటమే ధ్యేయంగా పీఎం కుసుమ పథకం ద్వారా చేపట్టనున్న సోలార్ ప్లాంట్‌లకు అనువరమైన స్థలాలను ఎస్ఈ అంజనేయులు బుధవారం పరిశీలించారు. అద్దంకి నియోజకవర్గంలో 7 సబ్‌స్టేషన్‌లకు అనుబంధంగా 17 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా ప్లాంట్‌లు ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాలను పరిశీలించారు. సంతమాగులూరు మండలం కొమ్మాలపాడు, బల్లికురవ మండలం వి.కొప్పెరపాడు, వెలమవారిపాలెం, కొమ్మినేనివారిపాలెం, అద్దంకి మండలం సాధునగర్, శంకవరప్పాడు, కుంకుపాడు సబ్‌స్టేషన్‌ల సమీపంలో రైతుల వద్ద నుంచి భూములు లీజుకు తీసుకొని సోలార్ ప్లాంట్‌లు ఏర్పాటు చేయనున్నారు. ఎస్ఈ అంజనేయులు, ఈఈ నల్లూరి మస్తాన్‌రావులు ఎకోరన్ ఎనర్జీ ప్రతినిధులతో కలిసి ఆయా ప్రాంతాలను పరిశీలించారు. డీఈఈలు సురేంద్రబాబు, దామోదరం, డివిజన్ కార్యాలయం ఏఈ బాలకోటేశ్వరరావులు పాల్గొన్నారు.


వి.కొప్పెరపాడులో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు స్థలం పరిశీలిస్తున్న
విద్యుత్ ఎస్ఈ అంజనేయులు, ఈఈ నల్లూరి మస్తాన్‌రావు

## టపాసుల విక్రయదారులు నిబంధనలు పాటించాలి

● సీఐ శేషగిరిరావు

వేటపాలెం(చీరాల) దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని టపాసులు విక్రయించే దుకాణదారులు నిబంధనలు పాటించాలని సీఐ శేషగిరిరావు పేర్కొన్నారు. వేటపాలెం స్టేషన్ పరిధిలోని పలు గోడౌన్‌లను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయా పరిసరాల్లో ఏర్పాటు చేసిన వసతులపై ఆరా తీశారు. ఎటువంటి విఘాతం తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. భిన్నంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.


టపాసుల గో డౌన్‌లో జాగ్రత్తలు సూచిస్తున్న
సీఐ శేషగిరిరావు, ఎస్సై జనార్దన్

### నేర పూరిత వ్యవహారాలకు దూరంగా ఉండండి

గవినివారిపాలెం(చీరాల) : విద్యార్థులు నేర పూరిత విషయాలకు దూరంగా ఉండి, క్రమ శిక్షణతో మెలగాలని ఎస్సై చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల పరిధిలోని గవినివారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శక్తి టీం ఆధ్వర్యంలో డ్రగ్స్ నియంత్రణ, బాల్య వివాహాల నియంత్రణ, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ వంటి వాటిపై అవగాహన కల్పించారు. యాంటీ డ్రగ్స్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్సై హరిబాబు, ట్రైనీ ఎస్సై అలేఖ్య, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. పట్టణంలో సీఐ సుబ్బారావు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. ఎస్సై రాజ్యలక్ష్మి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఖోఖో జిల్లాజట్టు ఎంపిక

పంగులూరు, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): పంగులూరులో గురువారం అండర్ -19 బాలుర ఖోఖో జిల్లాజట్టు ఎంపిక జరుగుతుందని జూనియర్ కళాశాలల ఎస్‌జీఎఫ్ జిల్లాకార్యదర్శి యం. చింపారెడ్డి తెలిపారు. 9వతేదీ మధ్యాహ్నంరెండు గంటలకు పంగులూరు ఎం.ఎస్.ఆర్ అండ్ బి.ఎన్.యం. జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో జరుగుతుందని తెలిపారు.ఉమ్మడి ప్రకాశంజిల్లా పరిధిలో ఖోఖో జట్టు ఎంపిక జరుగుతుందన్నారు. ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు ఎస్ఎస్‌సీ ఒరిజనల్ సర్టిఫికెట్‌తో పాటు ఆధార్‌కార్డుతో హాజరు కావాలన్నారు. ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు కళాశాల పీడీ ఎం.సీతారామిరెడ్డి (9848156652)ని సంప్రదించాలని ఆయన కోరారు.

## రూ. 10 ల స్టాంప్‌కు 15 కిలోమీటర్లు వెళ్లాల్సిందే

మార్టూరు,అక్టోబరు8(ఆంధ్రజ్యోతి): మార్టూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్‌కు అవసరమైన 10,20,50,100 రూపాయల రిజిస్ట్రేషన్ స్టాంపులు లభించడం లేదు. ప్రయివేటుగా కొంత మంది స్టాంపు వెండర్ల దగ్గర లభించే స్టాంపులు ప్రస్తుతం ఎవరి వద్ద దొరకడం లేదు. దాంతో రూ. 10 ల స్టాంప్ కోసం 15 కిమీ దూరంలో ఉన్న చిలకలూరిపేట కు వెళుతున్నారు. అక్కడ స్టాంప్ తీసుకొని మార్టూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వస్తున్నారు. భూములు,స్థలాలు కొనుగోలు అమ్మకాలు సమయంలో అగ్రిమెంట్ నిమిత్తం అవసరమైన స్టాంపులు లభించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.సంబంధిత అధికారులు మార్టూరులో స్టాంప్‌ల కొరత లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

### జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా పోతురాజు

మార్టూరు,అక్టోబరు8(ఆంధ్రజ్యోతి):జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా మండలంలోని చిమ్మిరిబండ గ్రామానికి చెందిన దుడ్డు పోతురాజును నియమించారు. ఈ మేరకు బుధవారం బాపట్లలో జిల్లా ఇన్‌చార్జ్ సంయుక్త కలెక్టర్ జి. గంగాధరగౌడ్ చేతుల మీదగా పోతురాజు నియామకపత్రాన్ని అందుకున్నారు.

## ప్రతిభ కలిగిన బ్రాహ్మణ విద్యార్థులకు ఆర్థికసాయం

అద్దంకిటౌన్, అక్టోబరు 8(ఆంధ్రజ్యోతి): జై పరుశురామ్ సంఘం ఆధ్వర్యంలో ప్రతిభ కలిగిన బ్రాహ్మణ విద్యార్థులకు బుధవారం ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ విద్యార్థినులైన చదలవాడ పూజశ్రీ, సత్తెనపల్లి నాగ వెంకట సుప్రజ, సత్తెనపల్లి నాగశారద, రాచపూడి శ్రీ రమ్యతలకు దాతల సహకారంతో ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి అందించారు. ఈ కార్యక్రమంలో చదలవాడ శివనాగేశ్వరరావు, సత్తెనపల్లి పవన్‌కుమార్, రాచపూడి మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

### మానసిక ఒత్తిడి లేకుండా విద్యాభ్యాసం సాగించాలి

బల్లికురవ,అక్టోబరు8(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు మానసిక ఒత్తిడి లేకుండా విద్యాభ్యాసం సాగించాలని మానసిక నిపుణురాలు నాగలక్ష్మి అన్నారు. మండలంలోని కూకట్లపల్లి హైస్కూల్‌లో ప్రపంచ ఆరోగ్య వారోత్సవాలలో భాగంగా బుధవారం స్వీయ పరిశీలన, ఆత్మపరిశీలన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో హెచ్‌ఎం జాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### చీరాల ఎంపీడీవోగా విజయ బాధ్యతలు

- దోర్నాల నుంచి డిప్యూటేషన్‌పై రాక

చీరాల, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి) : చీరాల ఎంపీడీవోగా ఎస్. విజయ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ విధుల్లో ఉన్న శివన్నారాయణ ఉద్యోగోన్నతిపై బదిలీ కాగా ఆ స్థానంలో దోర్నాల నుంచి డిప్యుటేషన్‌లో చీరాలకు వచ్చి విజయ బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా కార్యాలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ముందస్తుగా గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలని విజయ సూచించారు.


నేషనల్ హైవే పీడీ అనిల్ కుమార్‌రెడ్డికి వినతిపత్రం
అందజేస్తున్న టీడీపీ నాయకులు

## జొన్నతాళి వద్ద అండర్‌పాస్ ఎత్తు పెంచాలి

● హైవేపీడీకి సూచించిన ఎమ్మెల్యే ఏలూరి

● వినతిపత్రం అందజేసిన టీడీపీ నాయకులు

మార్టూరు, అక్టోబరు8 (ఆంధ్రజ్యోతి):జాతీయరహదారిపై మండల పరిధిలో జొన్నతాళి రోడ్డు వద్ద నిర్మాణం జరుపుకుంటున్న అండర్‌పాస్ ఎత్తును పెంచాలని నేషనల్ హైవే పీడీ అనిల్ కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఫోన్‌లో పలు సూచనలు చేశారు. ఈ మేరకు బుధవారం నేషనల్ హైవే పీడీకి ఎమ్మెల్యే ఏలూరి ఆదేశాలకు అనుగుణంగా ఒక వినతిపత్రాన్ని టీడీపీ నాయకులు అందజేశారు. ప్రస్తుతం జొన్నతాళి రోడ్డు వద్ద టెండరు ప్రకారం ప్రతిపాదించిన 4.5 మీటర్లు ఎత్తులో అండర్‌పాస్ నిర్మాణం జరుగుతున్నది. దానిని 5.5 మీటర్లు ఎత్తు వరకు పెంచాలని ఎమ్మెల్యే ఏలూరి హైవేపీడీకి సూచించారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న మార్టూరు ప్రాంతంలో గ్రానైట్, కంకర, గ్రావెల్, పతి తదితరాలను రవాణా చేసే లారీలు, బస్సుల కోసం తప్పనిసరిగా భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని అండర్‌పాస్ ఎత్తు పెంచాలని ఏలూరి హైవే అధికారిని కోరారు. హైవేవే పీడీకి ఎమ్మెల్యే ఏలూరి పంపించిన వినతిపత్రాన్ని అందజేసిన టీడీపీ నాయకులు కామేపల్లి హరిబాబు, శ్రీకాంత్,షేక్ రజాక్,కామినేని జనార్దన్, తొండెపు ఆదినారాయణ, పెంట్యాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కొత్త భవనంలోకి పశువైద్యశాలను మార్చుతాం

● జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి

● ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన

అద్దంకి, అక్టోబరు8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బొమ్మనంపాడు పశువైద్యశాలను కొత్త భవనంలో నిర్వహించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వేణుగోపాల్ ఒక ప్రకటన లో తెలిపారు. ఆంధ్రజ్యోతిలో బుధవారం ప్రచురితమైన కథనానికి జిల్లా అధికారులు స్పందించారు. బొమ్మనంపాడు పశువైద్యశాలలో పనిచేస్తున్న వైద్యుడు బదిలీపై వెళ్లినందున కొరిశపాడు పశువైద్యాధికారిని ఇన్‌చార్జిగా నియమించామని, వెటర్నరీ అసిస్టెంట్, ఏహెచ్‌ఏలు పనిచేస్తున్నారన్నారు. 5 దశాబ్దాల క్రితం నిర్మించిన భవనంలో కొనసాగుతున్నందున వర్షానికి ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో నిర్మాణంలో ఉన్న భవనానికి తాత్కాలిక మరమ్మతులు చేపట్టి అందులో నిర్వహించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.


పట్టణంలో నిరసన తెలుపుతున్న పలు సంఘాల నాయకులు

## సుప్రీం కోర్టు న్యాయమూర్తిపై దాడి హేయం

● పట్టణంలో పలు సంఘాల ఆధ్వర్యంలో నిరసన

చీరాల, అక్టోబరు 8 (ఆంధ్రజ్యోతి) : సుప్రీం కోర్టు న్యాయమూర్తి గవాయిపై దాడి అత్యంత హేయమైన చర్య అని, దుండగుడిని కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్, సీఐటీయూ, ఎంఆర్‌పీఎస్ ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేశారు. పట్టణంలో బుధవారం నిరసన ర్యాలీ చేపట్టారు. ఈసందర్భంగా మాట్లాడుతూ యావత్ ప్రపంచం ఈ దుర్ఘటనపై దిగ్భ్రాంతి చెందినట్లు వివరించారు. సనాతనం ముసుగులో మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న ఆర్ఎస్ఎస్ వ్యవస్థను నిషేధించాలని డిమాండ్ చేశారు. నాయకులు లింగంపల్లి జయరాజ్, ఎస్ బాబురావు, ఎం వసంతరావు, గోసాల ఆశీర్వాదం, బాబురావు, కాటి మార్క్, లక్ష్మీ నరసయ్య, శ్యామ్యేల్, భగవాన్‌దాస్, రవిశంకర్, అబ్రహాం, సుబ్బారావు, జిలానీ, దీనరాజ్, ప్రసాద్, బీకే రెడ్డి, నాగిరెడ్డి, విమలాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


అధ్వానంగా ఉన్న బల్లికురవ-నాగరాజుపల్లి రోడ్డు

## ఆర్అండ్‌బీ రోడ్ల అభివృద్ధికి రూ.11.80 కోట్లు మంజూరు

అద్దంకి,అక్టోబరు8(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని ఆర్అండ్‌బీ రోడ్ల అభివృద్ధికి 11.80 కోట్ల రూపాయలు మంజూరు అయినట్లు విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. పెదజాగర్లమూడి-పూరిమెట్ల రోడ్డులో నాగరాజుపల్లి - బల్లికురవ, కొమ్మాలపాడు-పరిటాలవారిపాలెంల మధ్య 13.5 కి.మీల రోడ్డు అభివృద్ధికి 8.80 కోట్ల రూపాయలు, శింగరకొండపాలెం-అంబడిపూడి,జె.పంగులూరు-బి.నిడమానూరు రోడ్డులలో 10 కి.మీ రోడ్డు అభివృద్ధికి 3 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని తెలిపారు.

## రేపు మార్టూరులో రైతుసంఘం మహాసభ

మార్టూరు, అక్టోబరు8 (ఆంధ్రజ్యోతి):ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో మూడవ మండల రైతుసంఘం మహాసభను శుక్రవారం మార్టూరులో ఏర్పాటుచేసినట్లు రైతుసంఘం మండల కార్యదర్శి వీరవల్లి కృష్ణమూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు విశ్రాంత ఉద్యోగుల భవనంలో రైతు ప్రతినిధుల సభను నిర్వహిస్తామన్నారు సాయంత్రం 4 గంటలకు కొణిదెనరోడ్‌లో మార్కెట్ యార్డు ఆవరణలో బహిరంగసభను ఏర్పాటుచేశామన్నారు. మార్టూరు ప్రాంత రైతులు ఈ మహాసభకు తరలిరావాలని కృష్ణమూర్తి ఆ ప్రకటనలో కోరారు.

## బిడ్డకు తల్లిపాలే శ్రేష్టం

ఇంకొల్లు,అక్టోబరు 8,(ఆంధ్రజ్యోతి): పుట్టిన బిడ్డలకు తల్లిపాలు శ్రేష్ఠమని ఇంకొల్లు సీడీపీవో సులోచనారాణి అన్నారు. 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలలో భాగంగా ఇంకొల్లు 2వ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లులకు పోషకాహారంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. బాల్యవివాహాల వలన వచ్చే అనర్థాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎస్.లీలావతి, వసుంధర, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.